RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 9 • సంచిక 6 • సెప్టెంబర్ 2026 • వెల రూ.18/-

# తెటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు



# దాతృత్వము

## ప్రత్యేక సంచిక


PRIMA CLUB ™
BY RAMRAJ
MEN'S PREMIUM FORMAL WEAR

RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

నిత్యం ప్రేమాభిమానాలను, కరుణను వ్యక్తీకరిస్తూ
సానుభూతితో కూడిన పనులనే తమ యొక్క గుర్తింపుగా మార్చుకుని
ఈ ప్రపంచానికే ఒక ఉదాహరణగా జీవించడంలోని గొప్పదనాన్ని తెలియజేసే



# దాతృత్వము
## ప్రత్యేకసంచిక

అనే ఉపయుక్తమైన ఈ పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.

# గౌరవనీయులకు...

నమస్కారం.

దయార్ద్రహృదయంగలవారే నిరంతర ధనవంతులు. వారి దగ్గర 'లేదు' అనే మాటే ఉండదు. పెద్దగా సంపద లేకపోయినప్పటికీ, శారీరక శ్రమతో, తమ యొక్క భావనలతో ఐశ్వర్యవంతులుగా రంగములో నిలబడుతున్నారు. అందుకే 'అవసరాన్ని గ్రహించి వెంటనే అందివ్వడం, రెండుసార్లు ఇచ్చినందుకు సమం' అంటూ మన పెద్దల వాక్కు. ఇవ్వడాని కంటే, ఒకరి యొక్క అవసరాన్ని తెలుసుకుని వెంటనే అందివ్వడమనేది గొప్ప లక్షణం. అందుకే 'ప్రార్థించే పెదవులు కన్నా, సమయానికి సాయం చేసే చేతులు మిన్నా'అని చెప్పారు.

ఒక మధ్యతరగతి కుటుంబం... ఆ కుటుంబ పెద్ద అకస్మాత్తుగా ప్రమాదంలో చనిపోయాడు. గత మాసం వరకు వచ్చిన ఆదాయం అకస్మాత్తుగా లేకుండా పోయింది. అయితే అవే ఖర్చులు! ఇంటి అద్దె, విద్యుత్ బిల్లు, కిరాణాసరుకులు, పిల్లలకు పాఠశాల ఫీజులు అంటూ ఏ ఒక్క ఖర్చు తగ్గిపోవడం లేదు.

అటువంటి సమయంలో, ఆ కుటుంబానికి చుట్టుప్రక్కలనున్న వారు, బంధుమిత్రులు అండదండలుగా ఉంటుంటారు. ప్రక్కింటాయన ఒక సంస్థను సంప్రదించి, చనిపోయిన వ్యక్తి యొక్క భార్యకు ఉద్యోగాన్ని ఇప్పించాడు. ఆమె భర్త అందుకున్న జీతంలో సగమే అయినప్పటికీ, ఇల్లు గడవడానికి ఆదాయం లభించినట్లయ్యింది.

పిల్లల పాఠశాలకు వెళ్ళిన ఒక కుటుంబ స్నేహితుడు, పిల్లలకు సంబంధించిన స్కూల్‌ఫీజులను తనే చెల్లించాడు. ఆ యా ఫీజులను చెల్లించినది ఎవరనే విషయం ఆ కుటుంబానికి తెలియదు. ఉదయాన్నే తలుపు తెరవగానే, గడపముందు కిరణాసరుకులు ఉంటుంటాయి. ఒకరోజు బియ్యంమూట ఉంటుంది. ఇంకొకరోజు పిల్లలకు కావలసిన తినుబండారాలు ఉంటుంటాయి. 'తాము ఇతరుల సాయాన్ని ఎదురుచూడక తప్పడం లేద'నే ఆత్మన్యూనతా భావం, ఆ కుటుంబసభ్యుల మనస్సులలో తలెత్తకుండా ఉండేందుకు అందరూ తమకు చేతనైన సాయాలను చేశారు.

ఈ ప్రపంచంలో గొప్ప ధనవంతుడు ఎవరని అడిగితే, ఆ కుటుంబానికి సాయపడిన వ్యక్తే నని నేను చెబుతాను. వారి దగ్గరున్న సంపద కంటే, అవసరతలోనున్న వారితో పంచుకోవాలనే భావనే వారిని గొప్పవారిగా మార్చేస్తోంది.

పంచుతూ, అందిస్తూ ఉండే ఈ ఉన్నతమైన గుణగణాలను పిల్లల మనస్సుల్లో బలపరచాలనే లనే ఉద్దేశ్యంతో మహాభారతంలో ఎన్నో చిన్న చిన్న కథలున్నాయి. 'దాతృత్వంలో ఉత్తముడు ధర్మరాజా? కర్ణుడా?' అనే సందేహం అర్జునుడి మనస్సులో తలెత్తుతుంది. 'మా అన్నయ్య ధర్మరాజు అందరికీ దానధర్మాలు చేస్తున్నారు. అందుకే ఆయనకు ధర్మరాజు అని పేరు. దుర్యోధనుడు అందించిన సంపదను పంచిన కర్ణుడికి ధర్మరాజు కంటే 'దానకర్ణుడు'అనే గౌరవమర్యాదలు ఎలా లభించాయి?


ఈ విషయాన్ని అర్జునుడు అవగతం చేసుకోలేకపోయాడు. అయితే ఆ విషయాన్ని శ్రీకృష్ణుడు తేలిగ్గా అవగతం చేశాడు.


ఒక క్లిష్టమైన వానాకాలం. ధర్మరాజు దగ్గరకు వెళ్ళిన శ్రీకృష్ణుడు, "ధర్మా! మా రాజభవనంలో ఆహారాన్ని వండేందుకు కావలసిన పదార్థాలు అన్నీ ఉన్నాయి. కానీ, కట్టెలు వానలలో తడిసిపోవడంవలన వస్తులు ఉండాల్సి వస్తోంది. మాకు కట్టెలను ఏర్పాటు చేసేందుకు కుదురుతుందా?" అని అడగ్గానే, ధర్మరాజు ఎంతో వేదనాభరితుడై పోయాడు. "కృష్ణా! రాజభవనంలోని కట్టెలన్నీ తడిసిపోయాయి. ఇక్కడున్నవారికి వంట చేసి పెట్టేందుకు మాత్రమే కట్టెలు సరిపోతాయి. వానాకాలం ముగిసేంతవరకు నువ్వు మా రాజభవనానికి వచ్చి, మాతోపాటు భోజనం చేయగలవు"అని ఆహ్వానించాడు. అర్జునుడికి అమితమైన సంతోషం. శ్రీకృష్ణుడిని తమ రాజభవనంలో భోంచేయమని ధర్మరాజు ఆహ్వానించడం, ఆయన యొక్క దయార్ద్రహృదయాన్ని నిరూపించినట్లుగా అర్జునుడు గర్వించాడు.

శ్రీకృష్ణుడు మారువేషంలో వెళ్ళి, కర్ణుడిని సందర్శించి, తమ దగ్గర వంట వండేందుకు కట్టెలు లేవన్న కథనే చెప్పాడు. కర్ణుని దగ్గర కూడ దానంగా ఇచ్చేందుకు తగినన్ని కట్టెలు లేవు. కర్ణుడు ఏమాత్రం ఆలోచించలేదు. వెంటనే తన రాజభవనంలోనున్న పాత భవనాలను పడగొట్టి, వాటిలోనున్న చెక్క తలుపులను, కిటికీలను ఇంకా కొన్ని ఉపరిభాగాలను అందించాడు. "మీ ఆకలిని తీర్చలేని ఈ తలుపులు, కిటికీలు ఎందుకు?"అని ప్రశ్నించిన కర్ణుడిని చూసి, శ్రీకృష్ణుడు సంతోషానందభరితుడైపోయాడు.

కట్టెలను అడిగినది శ్రీకృష్ణుడే అని తెలిసినప్పటికీ, రాజభవనానికి వచ్చి భోంచేయండి అని చెప్పిన ధర్మరాజుకంటే, సాయం అడిగిన వ్యక్తి గురించి ఏమీ తెలియక పోయినప్పటికీ, తలుపులను - కిటికీలను పగులగొట్టించి అందించిన కర్ణుడే 'గొప్పదాత' అంటూ అవగతం చేశాడు శ్రీకృష్ణుడు.

ఈ పురాణకథ 'చేతిలో వున్న సిరిసంపదల కంటే, ఇవ్వాలనే భావనే అత్యుత్తమమైనది' అనే విషయాన్ని స్పష్టీకరిస్తోంది.





అవయవదానం చేసేవారిని దైవానికి సరిసమంగా భావించాలని అనిపిస్తోంది. ప్రమాదం లేక అనారోగ్య సమస్యల వలన ఆసుపత్రులలో చికిత్సను పొందుతుండే కొందరు, బ్రెయిన్ డెత్ ( మెదడు మరణం) సమస్యకు చేరుకుంటున్నారు. ప్రమాదాలలో ఈవిధంగా బాధింపుకు లోనయ్యేవారిలో అధిక సంఖ్యాకులు యువకులే. ఆ వయస్సులో వారు మరణ ద్వారాన్ని దాటుకుని వెళ్తున్నారనే నిజం, వారి యొక్క కుటుంబసభ్యులను వేదనలో ముంచేస్తుంటుంది. ఈ విషయాన్ని వారు తట్టుకోలేకపోతుంటారు. అటువంటి వేదనాభరితమైన సందర్భాలలో ఆ కుటుంబసభ్యులు, ఎదుటివారి వేదనలను కూడ స్పష్టాతిస్పష్టంగా అవగతం చేసుకుంటుంటారు. దీర్ఘాలోచనతో నిర్ణయం తీసుకుని, బాధింపుకు లోనైనవారి అవయవాలను దానం చేసేందుకు ముందుకొస్తుంటారు.

మెదడు మరణ దశను చేరుకున్న ఒకరు - గుండె, కాలేయం, మూత్రపిండాలు, నేత్రాలు, ఊపిరితిత్తులు, పేగులు, క్లోమము (పాంక్రియాస్) అంటూ అందించే అవయవదానం వలన సుమారు ఎనిమిదిమంది ప్రాణాలను కాపాడేందుకు కుదురుతుంది. వీటితో పాటు చర్మం, శుక్ల పటలం (కార్నియా), ఎముకల కణజాలం, గుండె కవాటాలు, రక్తనాళాలను అవసరమైన రోగులకు దానం చేయవచ్చు. ఇలాగ ప్రాణాలను కాపాడే అవయవాలు చెడిపోయిన పలువురు అవయవదానం కోసం ఎదురుచూస్తున్నారు. సరైన సమయానికి తగిన అవయవం ... దానంగా లభించకపోతే, వారి ప్రాణాలకే ప్రమాదం. ఇటువంటి వారికే అవయవదానం అందజేయబడుతోంది.



The Culturepreneur

మెదడు మరణం పొందినవారి యొక్క కుటుంబసభ్యులు, తమకు ఆత్మీయులైనవారి యొక్క అవయవాలను ఈవిధంగా ఎక్కడో ఒకచోట ప్రాణాలకోసం పోరాడుతోన్న ఎవరికో దానం చేసేందుకు నిర్ణయించుకుంటారు. రక్తసంబంధమో, ముక్కూ ముఖం తెలియని ఎవరో ఒకరి యొక్క ప్రాణాన్ని కాపాడేందుకు అందించబడుతుండే ఈ దాతృత్వం ఎంతటి ఉన్నతమైనదో కదా!

చేస్తోన్న సాయం చిన్నదో, పెద్దదో, దానం చేయడమే ముఖ్యమనే విషయాన్ని గ్రహించి, కార్యనిర్వహణ చేద్దాము. సద్భావనతో ఒకరు అందించే దానం, ఇంకా ఎంతోమందికి అదేవిధంగా కరుణార్ద్రహృదయులుగా మార్చగలిగే శక్తిని కలిగివుంటుంది. 'మన కోసం ఎవ్వరూ లేరే!' అనే వేదన, నిరాదరణ భావనే మనుషులను పీడిస్తుండే చాలా పెద్ద రోగం. ఏమాత్రం పరిచయంలేనివారు చేస్తుండే సాయమే ఆ రోగాన్ని నయం చేసే మందు. ఈవిధమైన ప్రేమాదరణల గొలుసుకట్టుతో మనం ఈ లోకాన్ని పెనవేద్దాము.

ఇవ్వడం ద్వారా లభించే ఆనందం సాటిలేనిది. అవసరమైన వారికి అందించి చూడండి... ఈ సంతోషం ఎంతటి గొప్పదనే విషయాన్ని అర్థం చేసుకునేందుకు కుదురుతుంది.

**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్.నాగరాజన్**

**వ్యవస్థాపకులు - రామ్‌రాజ్ కాటన్**



# ఇవ్వడం వలన లభించే ఫలితాలు!

ఒక పాఠశాల నుంచి చాలామంది విద్యార్థినీవిద్యార్థులు, జాతీయ సంక్షేమ పథకం తరపున సామాజిక సేవలను చేసేందుకు ఒక గ్రామానికి చేరుకున్నారు. వారిలో ముగ్గురు బాలురు, వేరేవైపుకు వెళుతూ విడిపోయి ఆ గ్రామం యొక్క సరిహద్దును చేరుకున్నారు. అక్కడ పొలాలన్నీ పచ్చదనంతో విస్తరించివుండగా, ఆ దృశ్యాన్ని చూస్తూ, ఆనందిస్తూ నడువసాగారు.

ఎటువైపు చూసినా జనసంచారం లేకపోయినప్పటికీ, ఒక పొలములో ఒక రైతు ఒంటరిగా పనులను చేయసాగాడు. పొలములో వరినాటు పని ముగియడంతో, బురదలోకి దిగి గట్టులను సరిచేయసాగాడు ఆ రైతు. ఒళ్ళంతా బురద అంటుకునే పని కాబట్టి, తన చొక్కా మరియు పంచెను విడిచి, గట్టుపైన పెట్టి గోచిగుడ్డను ధరించి పనులను చేయసాగాడు ఆ రైతు.

ఆ సంఘటనను చూడగానే బాలురు నవ్వుకున్నారు. ‘‘ఆయనకు తెలియకుండా రహస్యంగా వెళ్ళి, ఆయన గుడ్డలను, చెప్పులను తీసి, ఎక్కడైనా దాచిపెడదామా? ఆ తరువాత మనం చెట్లు చాటున దాక్కుని ఆయన ఏం చేస్తాడో చూద్దాం. అన్నీ కనబడకుండా ఆయన వెదకడం నవ్వుగా ఉంటుంది. నేను చెప్పిన విషయం ఎలాగ ఉంది, ఏమంటారు?’’ అంటూ గుసగుసలతో ఒక బాలుడు చెప్పాడు.

మూడవ బాలునికి ఆవిధంగా చేయడం మనస్సొప్పలేదు. మిగతా ఇద్దరినీ అడ్డుకున్నాడు. ‘‘ఆయన్ని చూస్తే జాలిగా ఉంది. ఆయన విడిచి పెట్టిన గుడ్డలను చూడండి. అన్నీ అక్కడక్కడ చిరిగిపోయివున్నాయి. ఆయన చెప్పులు కూడ దాదాపు తెగిపోయేటట్లుగా ఉన్నాయి. ఆయన్ని ఏడిపించి మనం నవ్వుకోవాలనుకోవడం బాగా లేదు. మనకు కావలసినది ఒక వ్యత్యాసమైన అనుభవమే కదా! కావాలంటే ఒకటి చేద్దాం. మనకు ప్యాకెట్ మనీగా ఇంట్లో ఇచ్చిన డబ్బులను తీసుకెళ్ళి ఆయన చొక్కా క్రింద, పంచె కింద దాచి పెడదాం. ఆ డబ్బులు ఎలా వచ్చాయని ఆయన వెదుకుతాడు కదా! అలా చూస్తున్నప్పుడు భలే సరదాగా ఉంటుంది’’అని చెప్పాడు.

అతను చెప్పినట్లుగానే డబ్బులను తీసుకెళ్ళి, ఆయన దుస్తులు క్రిందపెట్టి, చెట్లు చాటున దాక్కుని చూడసాగారు. కాసేపట్లో ఆ రైతు పనులను ముగించి, నీళ్ళల్లో కాళ్ళూ, చేతులను కడుక్కుని వచ్చాడు. పంచెను కట్టుకునేందుకు దానిని తీసుకున్నప్పుడు, దాని క్రింద 100

రూపాయల నోటును చూసి ఆశ్చర్యానికి లోనయ్యాడు. ఆ నోటును ఎవరు పెట్టివుంటారనుకుంటూ అటు ఇటు చూశాడు. దానిని చేతుల్లో పెట్టుకుని నమ్మలేనివిధంగా చూడసాగాడు. సందిగ్ధతతో పంచెను కట్టుకున్న తదనంతరం, చొక్కాను తీసుకోగానే, దాని క్రింద 100 రూపాయల నోటు ఉండటాన్ని చూసి, మరింతగా సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాడు. అతనికి నమ్మశక్యం కాలేదు.

ఏం చేయాలో తెలియక అటు ఇటు నడిచాడు. డబ్బులను తీసుకోవడమా లేక ఇక్కడే వదిలేయడమా అనుకుంటూ చాలాసేపు ఆలోచించాడు. 'ఏ ఒక్కరూ లేనిచోట డబ్బుల్ని ఆ దేవుడే పెట్టివుంటాడు' అని భావించి అలాగే బాసింపట్టు వేసి కూర్చుని ఆకాశంవైపు చూస్తూ ప్రార్థన చేశాడు. ''దేవుడా, ఒంట్లో బాగా లేని నా భార్యను ఆసుపత్రికి తీసుకెళ్ళేందుకు డబ్బులులేక కష్టపడుతున్నాను. నా అవసరాన్ని తెలుసుకుని ఎవరి ద్వారానో డబ్బులు అందించావు. నీ దయాగుణం చాలా పెద్దది''అని కన్నీటిపర్యంతమైపోతూ కృతజ్ఞతలను తెలియజేసి ఇంటికి బయలుదేరాడు.

ఆ దృశ్యాన్ని చూసిన ముగ్గురు బాలురు అవాక్కైపోయారు. ఆ రైతు కష్టాన్ని వినిన వారి మనస్సులు కరిగిపోయాయి. ఆటలాడుకుంటూ కొంటె చేష్టలను చేస్తుండే ఆ బాలురు, ప్రస్తుతం మంచి భావనలతో కూడినవారుగా మారిపోయారు. 'మనం ఒక మంచి పనిని చేశాము' అనే మానసిక తృప్తి వారిని సంతోషపరిచింది. ఇకపై అవసరమైన



వారికి ఈవిధమైన సాయాలను తప్పకుండా చేయాలనే భావన వారి యొక్క మనస్సులలో బలంగా స్థిరపడింది. చేసిన మంచి పనికి ఒకరినొకరు అభినందించుకుంటూ, అమితమైన సంతోషానందాలతో వాళ్ళు మిగతా పిల్లలతో కలసి ఇళ్ళకు తిరుగుపయనమయ్యారు.

మనకు పరిచయమైన వ్యక్తికో లేక ఏమాత్రం పరిచయం లేని వ్యక్తికో ఏదో ఒక సాయాన్ని, తగిన సమయములో, తగినవిధంగా చేయడమనేది, మనకు ఫలితాన్ని అందిస్తుంటుంది. సాయం పొందిన వ్యక్తికి మంచి జరుగుతుంటుంది.

ఆ ఫలితాలు ఏమేమిటి?

- **పరిపూర్ణ జీవితం :** ఎదుటివారికోసం ఏదైనా దానం చేయగల గొప్ప మనస్సుగల వ్యక్తులు, మానసిక తృప్తితో సంతోషముగా జీవిస్తుంటారు. కరుణార్ద్రహృదయంతో ఎవరికైనా కార్యరూపముగా, వస్తువులుగా సాయము చేయడం అలవాటైనవారు, ఆరోగ్యవంతమైన పరిపూర్ణ జీవితాన్ని జీవిస్తుంటారని వైద్య సర్వేక్షణలు నిరూపించాయి.
- దయార్ద్ర హృదయంగలవారికి ఆత్మవిశ్వాసం బలపడుతుంటుంది. ఉదారత, ఔదార్యం వారిని ఉత్సాహవంతమైన మానసికస్థితిని కలిగినవారుగా మార్చేస్తుంటాయి. వారికి ఈ దయార్ద్ర హృదయంతో లభించే తృప్తి, సెరటోనిన్ మరియు డోపమైన్ హార్మోన్లు అధికంగా స్రవింపజేస్తుంటుంది. అది వారిని ప్రతిభావంతులుగా, చురుకుదనంతోనున్నవారిగా మార్చేస్తుంటుంది.
- దయార్ద్ర మనస్సు అందించే సంతృప్తి వలన వారికి రక్తపోటు సమస్యలు ఎదురుపడవు. ఫలితంగా వారికి హృద్రోగ సమస్యలు ఎదురుపడవు. వారి యొక్క గుండె కార్యనిర్వహణ ఆరోగ్యవంతముగా ఉంటుంటుంది.
- దాతృత్వ మానసికస్థితి కలిగినవారిలో కార్డిసాల్ హార్మోన్ స్రవించబడటం అదుపులో ఉండటం వలన మానసిక ఒత్తిడి, ఆందోళన లేని జీవితం సాధ్యమవుతుంటుంది. మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రారంభదశలో ఉంటుండేవారు కూడ సామాజికసేవ, ఇతరులకు కనికరముతో తగిన సాయాలు చేస్తున్నప్పుడు, వారి యొక్క మానసిక ఆరోగ్యం చాలా చక్కగా ఉంటుంటుందని వైద్య సర్వేక్షణల సారాంశం.
- సమాజంలో పలువురితో స్నేహపూర్వకముగా కలగలసిపోతూ తగిన సాయాలు చేస్తున్నప్పుడు ఒకరి యొక్క సామాజిక అవగాహన ఉన్నత స్థాయిలో ఉంటుంటుంది. ఎదుటివారితో వారి యొక్క బంధం మరింతగా బలపడుతుంటుంది. జీవితంపట్ల అనురక్తి, సంతృప్తి లభిస్తుంటాయి.
- ఒకరు అక్కరతో చేస్తుండే సాయాలు, ఇంకా పలువురిని అదే విధంగా సాయాలు చేసే విధముగా ప్రోత్సహిస్తుంటాయి. ఒక సరస్సులో రాయిని విసిరేసిన మరుక్షణమే అలలు లేచి విస్తరిస్తున్నట్లుగా, ఇదొక గొలుసుకట్టులాగ పలువురికి మంచి పనులను అందిస్తుంటుంది. తత్ఫలితంగా ఈ దాతలకు సమాజంలో గొప్ప గౌరవమర్యాదలు లభిస్తుంటాయి.
- కార్యాలయం లేక పనులను చేస్తోన్నచోట దాతృత్వ హృదయం కలిగినవారు అధికసంఖ్యలో ఉంటున్నప్పుడు, మానసిక తృప్తితో పనులను చేస్తుండే పరిస్థితులు ఏర్పడుతుంటాయి. అక్కడ పనితీరు మరింత ఉత్తమంగా మారిపోతుంటుంది. మనలను మానసికపరంగా ఉన్నతస్థాయిలో కూర్చోబెడుతుండేది మనం చేస్తుండే సాయమే. ●



## నీలాగే ఒకతను!

లండన్ నగరంలోని ఒక ముఖ్యమైన కూడలిలోనున్న వంతెన దగ్గర కూర్చుని వయోలీన్‌ను వాయించసాగాడు కంటి చూపులేని ఒక యువకుడు. భిక్షాటన చేయడమే అతని సంగీతం యొక్క లక్ష్యం. రద్దీగా ఉంటుండే ఆ రహదారిలో ఎక్కువగా జనసంచారం ఉన్నప్పటికీ, ఏ ఒక్కరూ అతనికి భిక్ష వేయలేదు. జనం చిల్లరనాణేలను వేసేందుకు అతను విశాలంగా పరిచిన గుడ్డ ఖాళీగా ఉంది. ఆకలితో, ఏమరుపాటుతో వేదనకు గురైన అతను, అంతకుమించి వయోలీన్‌ను వాయించలేని నీరవనిస్సత్తువలతో ఉన్నాడు. 'ప్రతిరోజూ నా స్థితి ఈవిధంగానే ఉంటుందే, ఏమాత్రం మారడం లేదే?' అనుకుంటూ కృంగిపోయాడు.

అప్పుడు ఎవరో ఒకరు నిదానంగా నడుచుకుంటూ వచ్చి, తన దగ్గర నిలబడిన శబ్దం వినిపించింది. ''అయ్యా, ఏమైనా

## సంతోషకరమైన వార్త!

దేశంలో ప్రఖ్యాతిచెందిన టెన్నిస్ క్రీడాకారుడు ఒక పోటీలో జయించాడు. విజయానికి చెందిన కప్‌తోపాటు కొంత డబ్బు కూడ బహుమతిగా అందించబడింది. ఉత్సాహంతో అతను క్రీడామైదానం నుండి బయటకు వచ్చినప్పుడు, ఎంతోమంది అభిమానులు అతడిని అభినందించారు. కొంతమంది ప్రక్కకు వచ్చి నిలబడి సెల్ఫీలు తీసుకున్నారు. అప్పుడు నిరుపేద ఆకృతిలోనున్న ఒక నడివయస్సు మహిళ అతని దగ్గరకు వచ్చి, ఏదో చెప్పేందుకు ప్రయత్నించింది. క్రీడామైదానం కాపలాదారులు మరియు రక్షకభటులు ఆమెను అడ్డుకుని, అక్కడ్నుంచి తరిమేందుకు ప్రయత్నించసాగారు.

ఆ దృశ్యాన్ని చూసిన ఆ క్రీడాకారుడు, అభిమానుల నుంచి ప్రక్కకు తొలగి, ఆ మహిళ దగ్గరకు వచ్చాడు. ''ఏమిటి?'' అని అడిగాడు. ''నా కొడుకు రాచపుండు బాధింపుతో ఆసుపత్రిలో పోరాడుతున్నాడయ్యా. తనకు చికిత్స చేయించడానికి డబ్బులు లేక తిప్పలు పడుతున్నానయ్యా'' అంటూ కన్నీటిపర్యంతమైపోతూ చెప్పింది ఆ మహిళ. వెంటనే తన చేతులలోనున్న మొత్తం డబ్బులను ఆమెకు అందించి, ''ఎలాగైనాసరే, మీ అబ్బాయిని కాపాడండి'' అని చెప్పాడు ఆ క్రీడాకారుడు.

కొన్ని నెలల తదనంతరం, ఆ ఊరుకు మళ్ళీ వచ్చాడు సదరు క్రీడాకారుడు. అప్పుడు ఆయనతో మాట్లాడిన స్థానిక క్రీడామైదానం కాపలాదారుడు ''సార్, మీకు ఒక ఆశ్చర్యకమైన వార్త! పోయినసారి మీ దగ్గర్నుంచి డబ్బులు తీసుకుందే ఒకావిడ, ఆమె మిమ్మల్ని మోసం



చేసింది. ఆమె కొడుక్కి ఎటువంటి వ్యాధి లేదు. ఆ బాలుడు ప్రాణాల కోసం ఏమీ పోరాడనవసరం లేదు'' అని చెప్పాడు.

వెంటనే ఆ క్రీడాకారుడు ఉత్సాహంతో, ఆ కాపలాదారుడిని కౌగిలించుకున్నాడు. ''ఆహా...ఎంత సంతోషకరమైన వార్తను చెప్పారో తెలుసా? ఆ బాలుడిని తలుచుకుంటూ నేను రోజూ వేదనలో మునిగిపోతుంటాను. ఆ బాలుడి కోసం దేవుడిని ప్రార్థించాను. నా డబ్బులు పోతే పోనీయండి. ఆ బాలుడికి ఏమీ కాలేదు కదా?'' అని అడిగాడు. దానం చేస్తుండేవారి మనస్సు ఈవిధంగానే ఆలోచిస్తుంటుంది.

ధర్మం చేయండి''అంటూ అతను అభ్యర్థించాడు. అయితే సదరు వ్యక్తి దానం చేయలేదు. దానికి బదులుగా ఆ యువకుని చేతుల్లోని వయోలీన్‌ను తీసుకుని వాయించడం మొదలుపెట్టాడు. అప్పటివరకు అతను వినని, మైమరపించే సంగీతం. 'నా వయోలీన్‌తో ఇంత చక్కగా వాయించవచ్చా?!' అంటూ ఆశ్చర్యానికి లోనైన అతను, ఆ సంగీతాన్ని వింటూ తన్మయత్వముతో ఆనందించాడు.

అప్పటివరకు వయోలీన్ సంగీతాన్ని పట్టించుకోకుండా వెళ్ళిన వాళ్ళందరూ, ఈ సంగీతానికి ఆకర్షితులై తిరిగి వచ్చారు. ఆ కళాకారుడు కళ్ళు మూసుకుని వాయిస్తూనేవున్నాడు. ఆ సంగీతానికి ఆకర్షితులైన ప్రజలు, కంటిచూపులేని యువకునికి చాలా డబ్బులను దానంగా అందించారు. అందరూ తమ పనులను గురించి కూడ మరచిపోయి, అక్కడ గుంపుగా కూర్చుని వయోలీన్ సంగీతాన్ని ఆస్వాదించసాగారు. అందువలన ట్రాఫిక్ సమస్య మొదలయ్యింది. ట్రాఫిక్‌ను సరిచేసేందుకు వచ్చిన రక్షకభటులు కూడ వయోలీన్ సంగీతానికి ఎంతగానో ముగ్ధులైపోయి అలాగే నిలబడిపోయారు. ఆవిధంగా అక్కడ ఎక్కువ జనం గుమిగూడారు.

20 నిముషాల తరువాత ఆయన వయోలీన్‌ను మ్రోగించడాన్ని నిలిపివేసినప్పుడు, కరతాళధ్వనులతో ఆ వీధి మారుమ్రోగిపోయింది. ఆ యువకుడు నేలిపై పరిచిన వస్త్రం డబ్బులతో నిండిపోయింది. వయోలీన్‌ను ఆ యువకునికి అందించిన అతను, డబ్బులను మూటకట్టి ఆ యువకునికి అందించి, ''ఈ డబ్బులు నీకు ఒక సంవత్సరంపాటు ఆకలిని తీర్చుతాయి''అని నవ్వుతూ చెప్పాడు.

అప్పుడు సదరు యువకుడు, ''అయ్యా, మీరు ఎవరు?'' అని ప్రశ్నించగా, ''నీలాగ నేను కూడ ఒక వయోలీన్ విద్వాంసుడిని''అని చెప్పి వెళ్ళిపోయాడు. అతను, ఇటలీలో జన్మించిన, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వయోలీన్ విద్వాంసుడు నికోలో పగానిని.

# మధురమైన స్నేహబంధం!

పాఠశాల ప్రాయంలో ఒకే తరగతిలో ప్రక్కప్రక్కనే కూర్చుని చదువుకున్న ఇద్దరు స్నేహితుల స్నేహబంధం, పాఠశాల చదువును ముగించిన తరువాత కూడ ఆత్మీయంగా కొనసాగింది. సంవత్సరాలు దొర్లిపోగా, వారి యొక్క కుటుంబాలు వేర్వేరు ఊరులకు చేరుకున్నాయి. ఆ ఇద్దరు స్నేహితులలో ఒకతను న్యాయశాస్త్రాన్ని చదివి న్యాయాధిపతిగా పదవీబాధ్యతలను నిర్వహిస్తున్నాడు. నిజాయితీగా తీర్పులను చెబుతాడనే పేరుప్రఖ్యాతులను పొందాడు.

అతని స్నేహితుడు కూడ బాగా చదువుకుని, ఒక ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ స్థాయికి పదోన్నతిని పొందాడు. అయితే అతనికి చెడు స్నేహబంధాలు లభించడంతో తాగుడు వ్యసనానికి బానిసైపోయాడు. అది అతని యొక్క కుటుంబసభ్యుల మానసిక స్థితిని దెబ్బతీసింది. అతని భార్యాబిడ్డలకు అతనిపట్ల విపరీతమైన కోపం. కార్యాలయంలో కూడ అతను సరిగ్గా పనులను ముగించకపోవడంతో, ఒక దశలో అతను ఉద్యోగం నుంచి తొలగించబడ్డాడు. అతని కుటుంబసభ్యులు కూడ అతడిని వదిలేసి వెళ్ళిపోయారు. ఉద్యోగం, డబ్బులు లేకపోవడముతో విరక్తితో తిరుగాడుతోన్న అతను, ఒకరోజు పగటిపూట మద్యపానాన్ని త్రాగి, వాహనాన్ని నడుపుతూ రోడ్డుప్రక్కనున్న విద్యుత్ స్తంభానికి ఢీకొట్టి ప్రమాదాన్ని ఏర్పరచడంతో, పోలీసులు న్యాయస్థానానికి తీసుకొచ్చారు.

కొత్తగా వచ్చిన న్యాయాధిపతి వేరెవ్వరో కాదు. అతని బాల్య స్నేహితుడే! ఇద్దరూ కౌగిలించుకుని కన్నీటిపర్యంతమైపోతూ కాసేపు మాట్లాడుకున్నారు. 'న్యాయాధిపతి నిజాయితీగా తీర్పును చెబుతాడా లేక స్నేహితునికి అనుకూలంగా ఉండేవిధముగా తీర్పు చెబుతాడా?'అంటూ ఆ న్యాయస్థాన ప్రాంగణంలోనున్న వ్యక్తులు మాట్లాడుకోసాగారు. చట్టప్రకారం తన స్నేహితుడికి అపరాధాన్ని విధించిన న్యాయాధిపతి, ఆ తరువాత తన కుర్చీ నుంచి లేచి వెళ్ళి, తన స్నేహితుని కోసం అపరాధ రుసుమును తనే చెల్లించాడు.





# అందించడం పంచుకోవడం!

బహుళ అంతస్తుల మిద్దె ఇంట్లో జీవిస్తుండే ఒకతను, తమ ఇంటికి ఎదురుగానున్న గుడిసెలో జీవిస్తోన్న పేద వ్యవసాయ యువకార్మికునితో అప్పుడప్పుడు మాట్లాడుతుంటాడు. ఒంటరిగా జీవిస్తోన్న ఆ పేద వ్యవసాయ యువ కార్మికుడు, రోజూ పనికి వెళుతూ లభిస్తోన్న డబ్బులతో తనే వంటలు చేసుకుంటూ తింటుంటాడు.

ఒకరోజు ఒక ధనవంతునికి చెందిన మిద్దె ఇంట్లోనివాళ్ళందరూ వేరే ఊరుకు వెళ్ళగా, ఆ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు ధనవంతుడైన ఆ పెద్దాయన. అప్పుడు ఎదురుగానున్న పేదింటి నుంచి మాంసం కూర వండుతున్నట్లుగా వాసన వచ్చింది. ఆ వాసన పెద్దాయనకు నోరూరించింది. సరిగ్గా అప్పుడే ఆయనకు ఆకలిగా అనిపించడంతో, అలాగే ఆ పేదవాని గుడిసెకు చేరుకున్నాడు.

ఆ పేదింటి యువకుడు, ఆయనను సాదరంగా ఆహ్వానించాడు. ఆ పేద యువకుని గుడిసె ఆయనకు ఏమాత్రం నచ్చకపోయినప్పటికీ, మాంసం కూర వాసన ఆయనను లోపలకు రప్పించింది. ''ఏం వండుతున్నావ్? ఇంతటి మంచి వాసన వస్తోందే?''అని అడిగాడు.

''నాటుకోడి మాంసం కూర వండుతున్నానండీ. దాల్చినచెక్క, యాలకులు, లవంగాలు, మిరియాలు, అల్లం, వెల్లుల్లి చక్కగా కలిపిన కూర. రుచిగా ఉంటుంది. తిని చూడండి''అని చెప్పి, ఆయన్ని కూర్చోమని చెప్పి, విస్తరాకును పరిచి, అన్నం పెట్టి, కూరను వడ్డించాడు. ఎంతో ఆశగా భుజించిన ఆ ధనవంతుడు ''ఈ కూర చాలా రుచిగా ఉంది''అంటూ పొగిడాడు.

ఆయన భోజనం చేసిన పిదప, బయటకు వచ్చి చేతులను కడుక్కుంటున్నప్పుడు, ఒక వీధి కుక్క ఆ పేదవాని గుడిసె ముందు పడుకుని ఉంది. దానిని తిడుతూ తరుమగొట్టాడు సదరు ధనవంతుడు. ''ఈ శనికి రోజూ చద్దన్నం పెడుతుంటాను. ఇది ఇక్కడకు కూడ వస్తోందా?''అని అడిగాడు.

''అయ్యా, మీరు తిన్నారే నాటుకోడి మాంసం. నేను ప్రక్కనున్న తోటలోకి వెళ్ళినప్పుడు, ఈ కుక్కే దానిని పట్టుకుని నాకు అందించింది''అని చెప్పాడు సదరు పేదింటి యువకుడు. ఆ విషయాన్ని వినగానే సదరు ధనవంతుడు ఆ కుక్కవైపు ఈర్ష్యాద్వేషాలతో చూశాడు. ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

మరుసటిరోజు ఆ ధనవంతుడు భోజనం చేసి బయటకు వచ్చినప్పుడు, ఆ వీధి కుక్క వచ్చి ఆహారం కోసం ఆయన ముందు తోకాడిస్తూ నిలబడింది. ''విశ్వాసం లేని కుక్క. రోజూ మా ఇంట్లో మిగిలిన అన్నాన్ని నీకు పెడుతున్నాను. కానీ, ఏమాత్రం విశ్వాసం లేకుండా నువ్వు ఆ నాటుకోడిని పట్టుకుని ఆ పేదింటివాడికి ఇస్తున్నావు. ఆ తరువాత తినడం కోసం ఇక్కడికి మాత్రం ఎందుకు వస్తున్నావు?'' అంటూ ఆ కుక్కను రాళ్ళతో కొట్టి తరిమాడు.

ఆ దెబ్బలను తింటూ, మొరుగుతూ ఆ పేదింటి ముందుకు వెళ్ళి నిలబడింది. అప్పుడే ఇంటికొచ్చిన ఆ పేదింటి యువకుడు, ''బాగా ఆకలిగా ఉందా? రా... తిందాం...''అంటూ ఆ కుక్కను పిలిచాడు. అతను అరుగుపై కూర్చుని తింటుండగా, ఆ కుక్క అరుగు ప్రక్కనే కూర్చుంది. ఆ కుక్క, ఆ యువకుడు చెరొక పెసరట్టులను తింటుండటాన్ని ఆ ధనవంతుడు చూశాడు.

ఆ పేదింటి యువకుడు సదరు కుక్కను తిట్టనూ లేదు, బుజ్జగించనూ లేదు. తన ప్రక్కనే దానిని కూర్చోబెట్టుకుని, తన ఆహారాన్ని ఆ కుక్కకు పంచడం జరిగింది. ''ఇతరులకు అందివ్వమనేది, ఆకలిని తీర్చడం మాత్రమే కాదు; ఆప్యాయతానురాగాలతో పంచుకోవడమే'' అనే నిజాన్ని సదరు ధనవంతుడు అవగతం చేసుకున్నాడు. ఆ పేదింటి యువకుని యొక్క ఆప్యాయతానురాగాలకు బహుమతిగా ఆ కుక్క నాటుకోడిని పట్టుకుని వచ్చి, అతనికి బహుమతిగా అందించిందనే విషయాన్ని అప్పుడు ఆ ధనవంతుడు అర్థం చేసుకున్నాడు. ●



# గొలుసుకట్టులాగ కొనసాగుతుండే దాతృత్వము!

జీవనాధారం కోసం గ్రామం నుంచి తన కుటుంబంతోపాటు నగరానికి చేరుకున్నాడు ఏడుకొండలు. ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ, ఒక కర్మాగారంలో పనికి చేరాడు. రెండు సంవత్సరాలలో కుటుంబం కాస్తంత సౌకర్యవంతంగా జీవిస్తున్నప్పుడు, అకస్మాత్తుగా అతని పని చేస్తోన్న కర్మాగారం మూసివేయబడింది. వెంటనే వేరొక పని దొరకలేదు. ఫలితంగా అతని కుటుంబానికి నానా అవస్థలు మొదలయ్యాయి.

ఏడుకొండలు అద్దెకు ఉంటోన్న ఇంటి యజమాని ఈ పరిస్థితులను అవగతం చేసుకున్నాడు. అద్దెకు వస్తున్నప్పుడు ఏడుకొండలు ఇచ్చిన అడ్వాన్స్ డబ్బులను అలాగే తీసుకుని వచ్చి, ఏడుకొండలు చేతుల్లో పెట్టాడు. ''ఇవి మీ డబ్బులే. ప్రస్తుతం కుటుంబ ఖర్చుల కోసం ఈ డబ్బులను ఉపయోగించుకోండి. మాకు ఇవ్వాల్సిన అద్దె డబ్బులను కూడ మీకు పని దొరికినప్పుడు తిరిగి ఇవ్వండి. ఈ సమస్యలన్నింటినీ మరచిపోయి ఆత్మవిశ్వాసంతో ఏదైనా పనిని వెదకండి. తప్పకుండా దొరుకుతుంది'' అంటూ ఆదరాభిమానాలతో మాట్లాడి వెళ్ళిపోయాడు.

ఆయన మాటలు ఆ క్షణంలో ఏడుకొండలకు నూతనోత్సాహాన్ని అందించాయి. కొన్ని రోజులలో ఒక పనిలో చేరిన అతను, మెల్ల మెల్లగా ఆ పనిలో మంచి ప్రావీణ్యతను పొంది, తనే ఒక కార్ఖానాను ప్రారంభించి విడిభాగాలను తయారుచేస్తూ, అందిస్తుండే వ్యాపారాన్ని కొనసాగించాడు. కొన్ని సంవత్సరాలలో సొంతిట్లో జీవించేస్థాయికి పురోగమించాడు.

ప్రస్తుతం ఏడుకొండలు, తన ఇంటికి సమీపంలో ఒక పూటకూళ్ళ ఇంటిని (హాస్టల్) ప్రారంభించాడు. ఆ ప్రాంతంలోనున్న పలు కర్మాగారాలలో పని చేసేందుకు గ్రామాల నుంచి వస్తోన్న స్త్రీలు అక్కడ బస చేసి పనులకు వెళ్తున్నారు. వారిలో ఎవరైనా పనులు లేకుండా అవస్థలు పడుతున్నప్పుడు, వారిని అద్దె డబ్బులు చెల్లించమంటూ ఏడుకొండలు ఇబ్బంది పెట్టడమనేది జరుగదు. మరలా పని దొరికినప్పుడు ఇవ్వండి. ప్రశాంతముగా పనికోసము వెదకండి''అంటూ స్వాంతన పరుస్తుంటాడు. ఎప్పుడో ఒకరు తనకు అందించిన నమ్మకాన్ని అతను గుర్తుంచుకున్నాడు.

ప్రియాంక గర్భిణిగా ఉన్నప్పుడు, అమ్మవారింటికి వెళ్ళేందుకు రైల్లో పయనించసాగింది. ఆ పయనం శరీరాన్ని ఇబ్బంది పెట్టడంతో వాంతులు మొదలయ్యాయి. ప్రియాంక పడుకుని, సౌకర్యవంతంగా పయనించేందుకు ప్రక్కనున్న తన సీటును అందించాడు ఎవరో ఒక ముక్కూముఖం తెలియని వ్యక్తి. రైలుపెట్టె మెట్ల దగ్గర గంటల తరబడి నిలబడి పయనం చేయసాగాడు. ప్రియాంక, నీరవనిస్సత్తువతో అతని పేరును కూడ అడిగి తెలుసుకోలేకపోయింది. కృతజ్ఞతలు చెప్పి సెలవు తీసుకుంది.

ప్రియాంకకు కుమారుడు జన్మించి, ఆ బాలుడికి ఇప్పుడు 14 సంవత్సరాల వయస్సు. ఒకరోజు తన కుమారుని పాఠశాల ఉపాధ్యాయిని, ప్రియాంకను పాఠశాలకు పిలిపించింది. ఆ ఉపాధ్యాయిని, ప్రియాంక కుమారుడిని గురించి గొప్పగా చెప్పింది. ''నిన్న మా విద్యార్థినీవిద్యార్థులందరినీ ఒక యాత్రకు పిలుచుకుని వెళ్ళాము కదా! ఒక బాలుడికి పయనం ఇబ్బందిగా ఉండటంతో వాంతులు చేసుకోవడం మొదలుపెట్టాడు. ఆ బాలుడు పడుకుని విశ్రాంతి తీసుకుంటూ పయనించేందుకు మీ అబ్బాయి తన సీటును అందించాడు. ఆవిధంగా చివరివరకు నిలబడే పయనించాడు. ఈ చిన్న వయస్సులో తను గొప్పమనస్సుతో ఉంటున్నాడు. ఈ విషయమై మిమ్మల్ని అభినందించేందుకే పిలిపించాను''అంటూ సదరు ఉపాధ్యాయిని పొగడ్తల వర్షాన్ని కురిపిస్తుండగా, ఎన్నో యేళ్ళక్రితం తనకు రైల్లో సీటును అందించిన వ్యక్తి ప్రియాంకకు గుర్తుకొచ్చాడు.

## ఔదార్యంతో చాచిన చేయి!

ఒక షాపింగ్‌మాల్‌లో, ఒక వయోవృద్ధురాలిని చేతులతో పట్టుకుని లోపలకు ప్రవేశించింది ఒక యువతి. మూసివేయబడిన అద్దం తలుపును తెరిచిపట్టుకుని, వాళ్ళిద్దరూ భద్రంగా లోపలకు ప్రవేశించేందుకు నడి వయస్కుడైన మహేష్ సాయ పడ్డాడు. చూపులతో, చిరునవ్వులతో కృతజ్ఞతలను తెలియజేసిన వాళ్ళిద్దరూ లోపలకు చేరుకున్నారు. కాస్తంత ముందుకు వెళ్ళగానే, కొన్ని మెట్లను ఎక్కవలసివుంది. మోకాళ్ళ నొప్పులతో అవస్థలు పడుతోన్న మహేష్, 'మోకాళ్ళ నొప్పులతో ఈ మెట్లను ఎక్కేందుకు కుదురుతుందా?' అనే ఆవేదనతో మెట్లపైకి కాలు పెట్టాడు. ఒక్కో మెట్టుపై కాళ్ళను పెడుతూ, అతను పైకి వెళ్తున్నప్పుడు, చాచిన ఒక చేయి అతనికి అండగా వచ్చింది. ప్రక్కకు తిరిగి చూస్తే సదరు వయోవృద్ధురాలు. "భయపడకుండా పైకి ఎక్కునాయనా, నొప్పిగా అనిపించదులే!" అని చెబుతూ, అతడిని మెట్లపైన నడిపించింది.





## "పంచుకుందాము!"

ఆలస్యంగా పనులను ముగించి, రాత్రిపూట తన గదికి బయలుదేరాడు ఒక యువకుడు. గదికి చేరుకున్న తరువాత భోజనం చేద్దామనుకుంటూ రోడ్డుప్రక్కనున్న ఒక తోపుడుబండి భోజనశాలలో పార్శిల్ తీసుకుని ముందుకు సాగాడు. అతను కాస్తంత దూరం వెళ్ళగానే, "అయ్యా" అంటూ ఒక గొంతు వినిపించింది. పసికందును తన భుజాలపై పడుకోబెట్టుకున్న ఒక మహిళ యాచకం చేసింది. ఆమె కళ్ళల్లో, వదనంలో, ఆమెకు యాచకం చేస్తోన్న వైఖరి అంటూ అన్నింటిలో విపరీతమైన ఆకలి వ్యక్తమయ్యింది. జేబులోనున్న చిల్లర డబ్బులను అందించడమనేది సరైనది కాదని భావించిన ఆ యువకుడు తన చేతిలోనున్న పార్శిల్‌ను అలాగే ఆమె చేతుల్లో పెట్టి "భోజనం చేయిండి" అని చెప్పాడు. ఈ రాత్రికి తను ఆకలికి తట్టుకోవచ్చని భావించాడు.

అతను ఇంకొంచెం ముందుకు వెళ్ళగానే, వెనుక నుంచి ఒక చేయి అతని భుజాన్ని తాకింది. వెనక్కి తిరిగి చూస్తే, తన గదికి ప్రక్కనున్న గదిలో బస చేస్తోన్న స్నేహితుడు. "నేను నాలుగు పెసరట్లను పార్శిల్ కట్టించుకుని తీసుకుని వస్తున్నాను. తలొక రెండు అట్టులను తిందాము...రా..." అంటూ స్నేహపూర్వకంగా తన గదికి పిలుచుకెళ్ళాడు.



## దారిలో అవసరమవుతుంది!

లడాక్ ప్రాంతానికి విహార యాత్రార్థమై వెళ్ళింది సంధ్య. ఎముకలను వణికించే ఆ కొండల ప్రాంతంలో అక్కడక్కడ చిన్న చిన్న గ్రామాలు ఉన్నాయి. ఆ యా గ్రామాలలోని మహిళలు చలిబనీన్లను అందంగా అల్లుతూ విక్రయిస్తున్నారు. ఒక సాధారణ గుడిసె ఇంట్లో విక్రయిస్తోన్న చలిబనీను కొనుక్కుంది సంధ్య. 250 రూపాయల ధరను చెప్పారు. సమీపంలో ఎక్కడా ఏ.టి.యం. లేదు. చరవాణి ద్వారా డబ్బులను పంపించేందుకు నెట్‌వర్క్ సరిగ్గా లేకపోవడం వలన 'జి.పే' పని చేయలేదు. తన సంచిలో వెదికితే, కొంచెం డబ్బులున్నాయి. అయితే ఆ మొత్తం 200 రూపాయలే.

"మీరు ఆశగా అడుగుతున్నారు. ఫర్వా లేదు. ఈ డబ్బు చాలు, ఇవ్వండి" అని డబ్బులను తీసుకుని, 250 రూపాయల చలిబనీను అందించింది చలిబనీన్లను విక్రయిస్తోన్న సదరు మహిళ. సదరు మహిళ అంతటితో ఊరుకోకుండా, "డబ్బులన్నింటినీ నాకు ఇచ్చేసి, దారిలో ఏమైనా అవసరమైతే ఏం చేస్తారు? ఇదుగో, ఈ డబ్బులను పెట్టుకోండి" అంటూ సంధ్య చేతుల్లో 50 రూపాయలను పెట్టింది.

ఆ సాధారణ మహిళ గొప్ప మనస్సును అవగతం చేసుకున్న సంధ్య, సదరు మహిళను ఆప్యాయతానురాగాలతో ఆలింగనం చేసుకుని, మనః పూర్వకంగా కృతజ్ఞతలను తెలియజేసి, సెలవు తీసుకుంది. సంధ్యకు అదొక వినూత్నమైన యాత్రానుభవం.

## “ఈ వాసన అంటే ఇష్టం!”

ఎలక్ట్రానిక్స్ పరికరాలను విక్రయించే దుకాణానికి ఒక మహిళ వచ్చింది. పలువిధాలైన వాషింగ్‌మెషీన్‌లను ఆ మహిళకు చూపించిన సేల్స్ ఉమెన్ మీనా, ఆ మహిళపై వస్తోన్న వాసనను పీల్చుతూ ఆకర్షితురాలైపోయింది. ఒక ప్రత్యేకించిన వాసనద్రవ్య బ్రాండ్ పేరును చెప్పి, “దానినే కదా మీరు ఉపయోగిస్తున్నారు? నాకు ఆ వాసన చాలా ఇష్టం. చిన్న వయస్సులో మా అమ్మ కొని ఇస్తుండేది. మా అమ్మ ప్రమాదంలో చనిపోయిన పిదప, కుటుంబ పరిస్థితులు తలక్రిందులైపోయి, నేను ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. ఈ సెంట్ వాసన మా అమ్మను నాకు గుర్తు చేసింది”అని వివరించింది మీనా. ఆ మహిళ ఏమీ మాట్లాడకుండా, వాషింగ్‌మెషీన్‌ను కొనుక్కుని వెళ్ళిపోయింది.



రెండు గంటల తరువాత ఆ మహిళ ఒక కొత్త సెంట్ బాటిల్‌తో మరలా దుకాణానికి వచ్చి, దానిని మీనాకు అందించింది. “నా కూతురు అంటే నాకు ఎంతో ఇష్టం. అయితే, నా మాట వినకుండా పెళ్ళి చేసుకుని ఎక్కడికో వెళ్ళిపోయిన నా కూతురుకు ఇచ్చినట్లుగానే నేను భావిస్తున్నాను”అని చెప్పింది. ఇద్దరిలో ఎవరు ముందుగా కన్నీళ్ళను చిందించారనే విషయం, ఇద్దరిలో ఎవరికీ గుర్తులేదు.

## మనుమరాలికి నచ్చుతుంది!

మార్కెట్లో కాయగూరలను, కిరాణాసరుకులను కొంటున్న ఒక వృద్ధురాలు, ఒక చిన్న వస్త్రదుకాణం వాకిటి ముందు వ్రేలాడదీయబడిన వస్త్రాన్ని చూడగానే అలాగే నిలబడిపోయింది. మరింత దగ్గరగా వెళ్ళి, ఎంతో ఆశగా ఆ వస్త్రాన్ని చూసింది. దుకాణాదారుడిని ఆ వస్త్రం యొక్క “ధర ఎంత?” అని అడిగింది. అతను “500 రూపాయలు”అని చెప్పాడు.



సదరు వయోవృద్ధురాలు సందిగ్ధతతో “ఈ డ్రెస్ నా మనుమరాలికి బాగా నచ్చుతుంది. నా దగ్గర ఇప్పుడు డబ్బులు లేవు. పనికి వెళ్ళి ఎలాగైనా రెండు వారాలలో ఐదు వందల రూపాయలను సంపాయిస్తాను. అప్పటిదాకా ఈ డ్రెస్‌ను ఎవ్వరికీ అమ్మకుండా ఉంచుతారా?”అంటూ అభ్యర్థించింది. “అలాగ ఉంచేందుకు కుదరదమ్మా. దుకాణానికి వచ్చేవాళ్ళు అన్నింటినీ చూస్తుంటారు. వాళ్ళు కూడ మీలాగ ఆశపడి, అడిగితే, తప్పకుండా ఇవ్వాలి కదా?”అంటూ బదులిచ్చాడు సదరు దుకాణాదారుడు.

ఆ వయోవృద్ధురాలు వేదనతో ఆ వస్త్రంవైపే చూస్తూ, దుకాణం నుంచి బయటపడింది. ఆ తదనంతరం ఆమె, కాయగూరలకొట్టులో బేరమాడి, కాయగూరలను కొనుక్కుని, డబ్బులను చెల్లించి, కాయగూరలను పెట్టుకునేందుకు సంచిని తీసుకుంటుండగా, ఆ సంచిపైన ఒక పార్శెల్ ఉంది. దానిని తెరచి చూడగా, తన మనుమరాలి కోసం కొనుక్కుందామని అనుకున్న వస్త్రం. రద్దీగా ఉంటుండే ఆ మార్కెట్ ప్రదేశంలో, ఎవరు ఈ వస్త్రాన్ని కొని, తన సంచిపై పెట్టారనుకుంటూ అటు ఇటు చూసింది సదరు వయోవృద్ధురాలు. ఎవరనే విషయాన్ని కనిపెట్టేందుకు కుదరలేదు. ముక్కూముఖం తెలియని ఆ ‘దేవుడిని’ కృతజ్ఞత భావనతో మనఃపూర్వకంగా నమస్కరించింది సదరు వయోవృద్ధురాలు.

# ఆప్యాయతను వ్యాప్తిచేద్దాం!

వాట్సప్ ద్వారా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చక్కర్లు కొడుతోన్న వీడియోను మీరు కూడ చూసివుండొచ్చు. 'ఆప్యాయతకు మొదటి బిందువుగా ఎప్పుడూ పిల్లలే ఉంటుంటారు' అనే విషయాన్ని అవగతం చేసే దృశ్యం అది. అందులో సంభాషణలే ఉండవు. ఆప్యాయత వ్యక్తీకరణ ప్రపంచంలో ఏ భాష మాట్లాడుతుండేవారికైనా అర్థమవుతుంది కదా? అటువంటి దృశ్యమే అది.

ఒక మందులకొట్టు ముందు మందులను కొనుక్కునేందుకు నిలబడివున్నాడు ఒక వృద్ధుడు. ఆయన ఇచ్చిన మందుల చీటిని చూసి ఎన్నో మందులను తీసిపెడుతున్నాడు ఆ దుకాణంలోని యువకుడు. ఆ మందులన్నీ అత్యవసరమనే విషయం సదరు వృద్ధుని వదనాన్ని చూస్తేనే అవగతమవుతోంది. చివరగా ధరలను లెక్కించి చూసినప్పుడు, అందులో సగం డబ్బులు మాత్రమే ఆ పెద్దాయన దగ్గర ఉన్నాయి. ప్రశాంతంగా ఆ చీటిని కొట్టులోని యువకునికి అందించి, తన చేతికివున్న ఉంగరాన్ని తీసి ఇచ్చి, ఆ యువకునికి నమస్కరించాడు ఆ పెద్దాయన.

ఆ కొట్టు ముందు నిలబడిన ఒక బాలుడు ఆ సంఘటనను చూశాడు. కాసేపటిముందు చాక్లెట్ కొనుక్కునేందుకు తన తల్లి దగ్గర 50 రూపాయలను అడిగి తెచ్చుకున్నాడు. ఆ పెద్దాయన వదనాన్ని చూసి ఏదోవిధముగా ఆలోచించిన ఆ బాలుడు, తన చేతుల్లోనున్న 50 రూపాయలను ఆయన మందుల ఖర్చులకోసం అందించాడు. ఆ బాలుని ప్రక్కనేనున్న అతని తల్లి, ఆ దృశ్యాన్ని చూసి తనవంతుగా 500 రూపాయలను టేబుల్‌పై పెట్టింది. ఆ పెద్దాయన ఆశ్చర్యంలో మునిగిపోయాడు. ఆలోపు ఆ పెద్దాయన వెనుకనున్న ఒకతను రెండు వేల రూపాయలను పెట్టాడు. అప్పటికీ మందుల ఖర్చులో కొంత మొత్తం తక్కువగానే ఉంది. ఆ విషయాన్ని గమనించిన మందులకొట్టులోని యువకుడు, తన జేబులోనున్న జీతం డబ్బులనుంచి వేయి రూపాయలను తీసి టేబుల్‌పై పెట్టాడు. ఈ విషయాన్ని గమనించిన మందులకొట్టు యజమాని, మిగతా డబ్బులను వద్దని చెప్పి, మందుల సంచిని ఆ పెద్దాయనకు అందించి, ఉంగరాన్ని ఆ పెద్దాయన వ్రేలుకు తగిలించాడు.



ఈ ప్రపంచంలో మానవత్వం వర్ధిల్లుతోందనే విషయాలను అవగతం చేస్తుండేవే ఇటువంటి స్వప్రయోజనం ఆశించని ఉపకారాలు. ఇంకొక మందులకొట్టు యజమాని యొక్క కథ ఇది. అకస్మాత్తుగా ఆయన అనారోగ్య సమస్యలతో చనిపోయాడు. కూతురు, కొడుకు అప్పుడే కళాశాలల్లో చదువుకోవడం మొదలుపెట్టారు. కుటుంబం, ఆయన లేకపోవడం వలన తలక్రిందులైపోతుందేమోనని ఆయన భార్య ఆందోళనాభరితురాలైపోయింది. కారణం, ఆమెకు మందుల కొట్టును నిర్వహించడం తెలియదు. అలాగే సాయపడేందుకు దగ్గరి బంధువులు అంటూ ఎవ్వరూ లేరు.

ఆ నగరంలో మందులకొట్టును నిర్వహిస్తోన్న ఒకతను సాయం చేసేందుకు వచ్చాడు. ''వ్యాపారంలో ఎన్నో డబ్బులను కోల్పోయిన నాకు మందులకొట్టును ఏర్పాటుచేసి, నేను ఈ స్థాయికి అభివృద్ధి చెందేవిధంగా సాయం చేసింది ఆయనే. మీ కొట్టులో మనుషులను నియమించి నేను చూసుకుంటాను. లభించే లాభాన్ని మీకు అలాగే అందిస్తాను. పిల్లల చదువులు ముగించిన పిదప, ఎవరైనా కొట్టును నిర్వహించాలని అనుకుంటే అప్పుడు వారికి వ్యాపార మెలకువలను నేర్పించి, కొట్టును అప్పగిస్తాను''అని చెప్పాడు.

అంతేకాదు, అకస్మాత్తుగా ఇంటికి ఎవరెవరో వస్తుంటారు. వారు ఎవరనే విషయం కుటుంబంలో ఏ ఒక్కరికీ తెలియదు. ఆ మందుల కొట్టు యజమాని గురించిన ఏదో ఒక సంతోషకరమైన సందర్భాన్ని చెబుతుంటారు. ''నా భార్యకు ప్రాణాపాయస్థితి ఎదురైనప్పుడు ఆసుపత్రిలో చేర్పించాను. పొరుగూరు నుంచి ఒక మందును అత్యవసరంగా తీసుకుని రమ్మని వైద్యులు చెప్పగా, సరిగ్గా అప్పుడే అక్కడకు వచ్చిన ఆయన ఎవరికో చెప్పి, ఆ మందును తెప్పించి, నా భార్యను కాపాడాడు. అందుకు డబ్బులు కూడ తీసుకోలేదు. ఆయన లేకపోవడంతో ఆయన కుటుంబం అవస్థలు పడకూడదు'' అని చెప్పిన ఒక రైతు ఒక బస్తా బియ్యం, ఇంకొక బస్తా పప్పుదినుసులను అందించి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళేటప్పుడు, 'భవిష్యత్తులో మీ కూతురు పెళ్ళికి ఉపయోగపడుతుంది'అని చెప్పి, ఒక బంగారు నగను అందించి వెళ్ళాడు.

నిజంగా ఆ కుటుంబం ఇటువంటి సంఘటనలను ఏమాత్రం ఎదురుచూడలేదు. మందులకొట్టు యజమాని చనిపోయి ఆరు నెలలు గడిచిపోయినప్పటికీ, ఈవిధముగా ఎవరో ఒకరు తీయనైన జ్ఞాపకాలతో వచ్చి, అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి వెళ్తుండటం కొనసాగుతూనే ఉంది. తమ తండ్రి పట్ల పిల్లలకు గొప్ప భావన ఏర్పడింది. ఒకానొకప్పుడు కుమారుడు తల్లి దగ్గరకు వచ్చాడు. ''అమ్మా, నేను చదువుకుంటూనే పార్ట్‌టైంలో మందులకొట్టును చూసుకుంటాను. నాన్నగారు నిర్వహించినట్లుగానే మందులకొట్టును నడపాలనుకుంటున్నాను''అని చెప్పాడు.



ఇటువంటి జ్ఞాపకాలే ఇంకొక కుటుంబానికి లభించాయి. ఒక వకీలు విజయవంతంగా వృత్తిని చేయసాగాడు. విడాకుల వ్యాజ్యాలను నిర్వహించడంలో ప్రతిభావంతుడనే పేరును పొందాడు. అతను ఒక వ్యాజ్యాన్ని స్వీకరించి, వాదిస్తున్నట్లయితే ఆ విషయమై ఖచ్చితంగా విడాకులు లభిస్తాయి. తత్ఫలితంగా డబ్బుల వర్షం కురిసింది. సౌకర్యవంతమైన జీవితం మొదలయ్యింది.

విడాకుల వ్యాజ్యంలో ఆయన వాదించి, విడాకులను ఇప్పించిన ఒక మహిళ ఒకరోజు ఏడ్చుకుంటూ వచ్చి ఆయనను కలిసింది. ''ఏదో ఒక భావనతో విడాకులను ఇప్పించమని మిమ్మల్ని కోరాను. కానీ, అది ఎంతటి తప్పుడు నిర్ణయమనే విషయం ఇప్పుడు నాకు అర్థమవుతోంది. మా అమ్మానాన్నలు మాటలతోనే బాధించినందు వల్ల విడిగా వచ్చేశాను. ఇంట్లో ఒంటరిగా ఉండేందుకు భయంగా అనిపిస్తోంది. నా కూతురు ఒకరోజులో సగం సమయంపాటు నా దగ్గర, మిగతా సగం సమయంలో తన తండ్రి దగ్గర ఉంటోంది. తను గతంలోలాగ చదివేందుకు కుదరడం లేదు. తన గురించి తలుచుకుంటే వేదనగా ఉంటోంది. ఈ విషయాలన్నింటిని గురించి మీరు ముందుగానే నాకు వివరించి చెప్పివున్నట్లయితే, నేను విడాకులను తీసుకుని వుండేదాన్ని కాదు''అని ఏడుస్తూ చెప్పింది.

ఆరోజు నుంచి ఆయన మారిపోయాడు. ఇకపై దంపతులను విడగొట్టే పనిని చేయకూడదని నిర్ణయించుకున్నాడు. తను చేసిన దానికి ప్రాయశ్చిత్తంగా కుటుంబాలను కలిసేవిధముగా చేయాలనే ప్రయత్నాన్ని మొదలుపెట్టాడు. ఎవరైతే పిల్లలను దత్తత తీసుకోవాలని వస్తుంటారో, వారికి తగిన సాయాలను చేయసాగాడు. ఆవిధంగా ఎంతోమంది అనాథ శిశువులకు అమ్మానాన్నలు లభించారు. ఆయనకు ఆదాయం తగ్గినప్పటికీ, ఏమాత్రం కలత చెందలేదు.

వయస్సు పైబడి ఆయన స్వర్గస్తుడైనప్పుడు, ఆయనకు తమవంతు శ్రద్ధాంజలి ఘటించేందుకు వచ్చిన జనసందోహాన్ని చూసి ఆ ఊరే నోరెళ్ళబెట్టింది. తల్లులు, తండ్రులు, పిల్లలు అంటూ కొన్ని వేల కుటుంబాలు వచ్చి కన్నీటిపర్యంతమైపోవడం జరిగింది. ఆయన తమకు చేసిన సాయాన్ని గుర్తుచేసుకుంటూ, కన్నీటిపర్యంతమైపోతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆప్యాయతానురాగాలను పంచినవారికి అది ఎన్నోరెట్లుగా తిరిగి లభిస్తుందనేదానికి ఇదొక ప్రత్యక్ష సాక్ష్యం! ●

# ఇవ్వడం వలన లభిస్తుండే శక్తి!



సానుభూతిని వ్యక్తీకరించడం అనేది వేరువిధం. ఒకరికోసం ఆప్యాయతానురాగాలతో దేనినైనా అందించేందుకు సిద్ధంగా ఉండటమనేది వేరువిధం. అది చేతలకు, మాటలకు మధ్యనున్న వ్యత్యాసం. ఒకరు సమస్యలలో ఉన్నాడు లేక వ్యథాభరితుడైపోతున్నాడనే విషయం తెలిసినప్పుడు, 'అయ్యో పాపం!'అని నోటిమాటలతో చెప్పి వెళ్ళడమనేది సానుభూతి. 'నీకు అండగా నేనున్నాను! ఈ కష్టాలను ఇద్దరమూ కలసి ఎదుర్కొందాము'అని చెప్పడం ఆప్యాయత.

'నీకు ఎటువంటి సాయం కావాలాన్నా అడుగు' అని చెప్పడం సానుభూతి. 'నీకు సాయం చేసేందుకే నేను వచ్చాను'అని పిలుచుకెళ్ళి, తగిన సాయం చేయడమనేది ఆప్యాయత. 'నీ కష్టాలను తలుచుకుంటే బాధగా ఉంది'అని చెప్పడం సానుభూతి. 'నీ భారాన్ని నాతో పంచుకో. అది తగ్గుతుంది'అని చెప్పడం ఆప్యాయత. కేవలం సానుభూతిని దాటుకుని, ఆప్యాయతానురాగాలను పంచుతున్నప్పుడు ఒకరి జీవితం ఏవిధంగా మారుతుందనేదానికి ఒక అత్యుత్తమ ఉదాహరణ ఈ సంభవం...

సురేష్ ఒకరోజు పాఠశాల ముగిసిన తరువాత ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు, తన ముందు వెళ్తోన్న ఒక విద్యార్థి కాళ్ళు జారి కింద పడటాన్ని చూశాడు. మిగతా విద్యార్థులందరూ, ''రేయ్, చూసి నడవరా''అని చెబుతూ వెళ్ళిపోయారే తప్ప, ఏ ఒక్కరూ అతనికి సాయం చేయలేదు.

సురేష్ పరుగెత్తుకుంటూ వెళ్ళి, అతని చేతులను పట్టుకుని పైకి లేపాడు. ఆ విద్యార్థి వీపుపైన పాఠశాల సంచి, చేతుల నిండుగా నోటుపుస్తకాలు, క్రికెట్ బ్యాట్, బంతి, క్రికెట్ ఆడుతున్నప్పుడు అవసరమయ్యే చేతితొడుగులు (గ్లోవ్స్) అంటూ కష్టపడి మోసుకొస్తూ కాళ్ళు జారి పడిపోయాడనే విషయం స్పష్టమయ్యింది.

సురేష్, అతని కాళ్ళూ చేతులను బాగా పరిశీలించాడు. ''మంచిది, ఎలాంటి గాయం లేదు''అని చెప్పి, కింద చిందరవందరగా పడిన వస్తువులన్నింటినీ తీశాడు. ''నువ్వు ఎక్కడికి వెళ్ళాలి?''అని ఆ విద్యార్థిని అడిగాడు. తను వెళ్ళాల్సిన చోటును గురించి అతను చెప్పగా, ''సరే, అది మా ఇంటికి వెళ్ళే దారిలోనే ఉంది. ఇన్నింటిని నువ్వు మోసుకుని రాలేవు. నేను సగం తీసుకొస్తాను''అని చెప్పి, తను కూడ కొన్నింటిని మోస్తూ, అతనితోపాటు నడువసాగాడు. ఆ విద్యార్థి పేరు జీవా అని తెలుసుకున్నాడు సురేష్. సురేష్ కంటే ఒక సంవత్సరం చిన్నవాడు, ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు.

జీవా ఇల్లు చాలా పెద్దదిగా ఉంది. లోపలకు వెళ్ళి అన్ని వస్తువులను పెట్టాడు సురేష్. ఆలోపు జీవా శీతలపానీయాన్ని తీసుకుని వచ్చి సురేష్‌కు అందించాడు. ఇద్దరూ ఎక్కువసేపు నవ్వుకుంటూ మాట్లాడుకున్నారు. చలనచిత్రాలు, అధ్యాపకులు, క్రికెట్, పాఠాలు అంటూ సంభాషించిన సురేష్ బయలు



దేరాడు. ''సెలవురోజులలో మా ఇంటికి రా''అంటూ జీవాను ఆహ్వానించాడు.

ఒకరోజు భోజన విరామసమయంలో ఇద్దరూ కలసి భోజనం చేశారు. సాయంత్రం ఇద్దరూ కలసి ఇళ్ళకు బయలుదేరారు.

కొన్నిరోజులలో ఇద్దరూ ఆప్తమిత్రులుగా మారిపోయారు.

ఇంటర్మీడియట్‌ను ముగించిన సురేష్ వేరే ఊరులోనున్న కళాశాలలో చేరేందుకు సిద్ధమయ్యాడు. ''ఇంకొక సంవత్సరం నేను లేకుండా నువ్వు బడికి వెళ్ళాలి కదా జీవా?''అంటూ సురేష్ ప్రశ్నించగానే, ''అవును, నువ్వు దూరంగా వెళ్ళిపోయావు'' అంటూ జీవా కన్నీటిపర్యంతమైపోయాడు.

''రేయ్, ఏడ్వకురా''అంటూ సురేష్ ఓదార్చాడు.

''నీకు ఒక విషయం తెలియదు సురేష్. మనం మొట్టమొదటగా కలిసిన ఆరోజు గుర్తుందా? ఆరోజు నేను ఎందుకు అన్ని వస్తువులను మోసుకుంటూ వచ్చాననే విషయాన్ని గురించి నువ్వు అడగలేదు. అసలు నిజం ఏమిటో తెలుసా? ఆరోజు నేను ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నాను''అని చెప్పి భోరుమన్నాడు జీవా.

''ఏం చెబుతున్నావురా?'' అంటూ సురేష్, జీవా కన్నీళ్ళను తుడిచాడు.

''అవును సురేష్, ఆరోజుల్లో మా అమ్మా...నాన్నా మాటిమాటికీ తగాదా పడుతుండేవారు. వాళ్ళిద్దరూ తిట్టుకుంటూ మధ్యలో నన్ను తిడుతూ, కొడుతుండేవారు. అందువలన సరిగ్గా చదువుకోలేక తక్కువ మార్కులను పొంది, క్లాస్ టీచర్ దగ్గర తిట్లు. అప్పుడు నాకంటూ ఎవ్వరూ లేరనిపించింది. అందుకనే ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని, అమ్మ నిద్ర మాత్రలను రహస్యముగా తీసిపెట్టుకున్నాను. పాఠశాలలోనున్న నా వస్తువులన్నింటినీ తీసుకెళ్ళి, ఇంట్లో పెట్టి, చచ్చిపోదామని అన్ని వస్తువులను తీసుకుని వస్తున్నప్పుడు, కాళ్ళు జారి క్రిందపడ్డాను. అకస్మాత్తుగా నువ్వు వచ్చావు. నువ్వు నాకు సాయం చేయడం, మా ఇంట్లో అంతసేపు మాట్లాడటం నా మనస్సులో ఆత్మహత్య ఆలోచనను మాయం చేసింది. ఆ తరువాత నీ ఆశావహమైన మాటలు నన్ను చక్కగా చదువుకునే విధముగా చేశాయి. నేను బాగా చదువుకున్నందువల్ల ఆప్యాయతానురాగాలతో ప్రవర్తించడం వలన మా ఇంట్లోని పరిస్థితులు కూడ చక్కగా మారిపోయాయి. నువ్వు నా ప్రాణాలనే రక్షించిన విషయం నీకు తెలియదు. ఆ విషయం నాకు మాత్రమే తెలుసు. థ్యాంక్స్‌రా''అని చెప్పి సురేష్ కౌగిలించుకున్నాడు జీవా.

ఆప్యాయతానురాగాలను పంచుతున్నప్పుడు మనం ఇంకొకరి జీవితంలో ఎటువంటి మార్పులను ఏర్పరుస్తామనే విషయం మనకే తెలియదు.

- ఎదుటివారితో మనస్సు విప్పి మాట్లాడండి. ఆప్యాయతానురాగాలకోసం ఏ ఒక్కరినీ పరితపించేలా చేయవద్దు.
- ఏమాత్రం పరిచయం లేని వ్యక్తులకు కూడ మీవల్ల కుదిరిన సాయాలను తప్పకుండా చేసేందుకు ప్రయత్నించండి.
- బంధుమిత్రులతో ఏమాత్రం దూరంగా జరిగిపోతుండటం తగదు. వారికి అవసరమైనప్పుడు, తగిన సాయం చేస్తూ వారి ప్రక్కనే ఉండండి.
- ఇతరులను ప్రోత్సహించేందుకు, పొగిడేందుకు ఏమాత్రం వెనుకాడవద్దు. అవసరమైనవారికి మార్గనిర్దేశం చేయండి.
- ఒకరికి సాయం చేసేందుకు, ఇంకొకరి సాయాన్ని అడిగేందుకు వెనుకాడవద్దు. ఎదుటివారికి సాయపడే విషయంలో ఏమాత్రం బిడియపడకుండా సాయాన్ని అడిగేందుకు ప్రయత్నించాలి. ●


RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి

తేటతెలుపు
భావనలు

THEATA TELUPU
తెలుగు మాసపత్రిక

సంపుటి - 9 సంచిక - 6
సెప్టెంబర్, 2026
విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు
**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు
**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు
**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
నెం: 188, క్రింది అంతస్తు,
14 వ క్రాస్ వీధి జంక్షన్, డిఫెన్స్ కాలనీ,
ఈక్కాడుత్తాంగల్, చెన్నై - 600 032.
చరవాణి : 99529 20801
email : contactTharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by
**K.R. NAGARAJAN**
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137


# మరచిపోకూడని ఔదార్యములు!




'ఇతరులకు చేసిన దానాలను గుర్తుంచుకోవద్దు. కానీ, ఇతరుల నుంచి స్వీకరించిన దానాలను ఎట్టి పరిస్థితులలో మరువరాదు' అంటూ ఒక హితోక్తి. సహజముగా మనకు లభించిన పలు ఉదారతల యొక్క విలువను ఎక్కువమంది గ్రహించడం లేదు.

- ఉదయాన్నే దంతావధానం ముగించగానే వేడివేడిగా కాఫీ, తేనీరు, పాలు లభిస్తున్నాయా? ఉదయం తినేందుకు అల్పాహారం లభిస్తోందా? చాలామందికి ఈవిధమైన అదృష్టం లభించడం లేదు.
- మీరు చేసేందుకు ఏదైనా ఒక పని ఉన్నదా? దేశంలో ఎంతో మంది ఏదో ఒక పనికోసం వెదుకుతూనేవున్నారు.
- మీకు ఆప్యాయతానురాగాలను కురిపించే కుటుంబం ఉన్నదా? కొంతమందికి ఇటువంటి కుటుంబమో, ప్రేమానురాగాలను కురిపించే బంధురికాలో లభించడం లేదు.
- ప్రాథమిక సౌకర్యాలతో కూడిన ఒక సొంతిల్లు మీకు ఉన్నదా? తలదాచుకునేందుకు ఒక ఇల్లులేక ఎంతోమంది రహదారుల ప్రక్కనే జీవిస్తున్నారు.
- ధరించేందుకు చక్కని దుస్తులు, వేసుకునేందుకు చెప్పులు అంటూ మీ యొక్క ఆకృతిని చూపించేవన్నీ లభిస్తున్నాయా? పలువురికి ఆవిధంగా లభించడం లేదు. కొంతమందికి చెప్పులను వేసుకునేందుకు కాళ్ళే లేవు.
- చక్కగా చూసేందుకు, చదివేందుకు, మాట్లాడేందుకు మీవల్ల కుదురుతోందా? చేతులను, కాళ్ళను ఆడిస్తూ నడిచేందుకు, పరుగులు పెట్టేందుకు కుదురుతోందా? ఈవిధమైన ఆరోగ్యం పలువురికి ఇక్కడ లభించడం లేదు.
- బంధుమిత్రులతో నవ్వుతూ మాట్లాడేందుకు, కాలక్షేపాలకు తగినంత సమయం ఉన్నదా? చాలామందికి ఇలాంటి అవకాశాలు లభించడం లేదు.
- శారీరక ఆరోగ్యం సరిగ్గా లేకపోయినట్లయితే, వెనువెంటనే ఆసుపత్రికి వెళ్ళి చికిత్స చేయించుకుని ఆరోగ్యవంతంగా మారే విధముగా తగిన వసతి సౌకర్యాలు మీకు లభిస్తున్నాయా? ప్రపంచములోని పలు దేశాలలోని కొంతమంది ప్రజలకు ఈమాత్రం సౌకర్యాలు కూడ లభించడం లేదు.
- కల్తీలేని మంచినీళ్ళు, విద్యుత్ సౌకర్యం, భద్రతతో కూడిన పరిసరాలు అంటూ ఇవన్నీ మీకు లభిస్తున్నాయా? యుద్ధరంగాలుగా మారిపోతోన్న దేశాలలో జన్మించినవారికి ఎన్ని కోట్లు అందించినప్పటికీ ఏమాత్రం లభించని సౌకర్యాలు ఇవి.
- రవాణా సౌకర్యాలు, చరవాణి మరియు అంతర్జాలము అంటూ సమాచారపరివర్తన సౌకర్యాలు మీకు అందుబాటులో ఉన్నాయా? కొండప్రాంతాలలో, కుగ్రామాలలోనున్న ప్రజలకు ఇప్పటికీ ఈ విధమైన సౌకర్యాలు లేవు.
- మనస్సులో అనుకున్న విషయాన్ని ధైర్యంగా వ్యక్తీకరించగల స్వతంత్రం ఉన్నదా? మీరు అనుకున్నట్లుగా జీవించేందుకైన అవకాశాలు లభిస్తున్నాయా? ఈ ప్రపంచంలో ఎన్నో కోట్లమంది ప్రజలకు ఈవిధమైన అవకాశాలు లభించడం లేదు.
- రోజూ ఉదయాన్నే నిద్రలేవగానే, ఈరోజు చేయవలసిన పనులను గురించి ఆలోచిస్తున్నారా? చాలామందికి చేసేందుకు ఏ విధమైన పనులు లేవు. ఇంకా కొంతమంది అనారోగ్య సమస్యలతో ఉదయాన్నే నిద్రలేవలేకపోతున్నారు.

ఈవిధంగా ఈ పట్టిక పెద్దగా మారిపోతుంటుంది. ఈ జీవితాన్ని మనం ఆశావహ భావనతో చూస్తే, కృతజ్ఞతలు తెలియజేయవలసిన విషయాలకై ఒక పెద్ద పట్టిక ఉంటుంటుంది. మన అన్వేషణ పెద్దదిగా ఉండవచ్చు. అయితే మనకు ఔదార్యంతో లభించిన అన్ని విషయాలకు కృతజ్ఞతతో ఉంటూ, మన అన్వేషణను కొనసాగించుదాం. ●


RAMRAJ
CULTURE CLUB®
MATCHING DHOTIS • SHIRTS
Perfect Match
For Every Occasion


PANCHAA™
HONEST HAND DHOTIS
From Odisha
From the house of
RAMRAJ©


LINEN PARK®
SHIRTS • TROUSERS • FABRICS
by RAMRAJ
UP CLOSE
FINE WEAVE
TEXTURE THAT SPEAKS


RAMYYAM®
SAREES • KURTIS
From the house of
RAMRAJ®

RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి

మీ ఇంటికే రావలెనా? రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

VENMAII
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**



## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
| --- | --- |
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |



## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
| --- | --- |
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**

## ''మేము కూడ అందిస్తాము!''

మార్లీ పేగ్ తొమ్మిదేళ్ళ చిన్నారి. తనకు అరుదైన రాచపుండు వ్యాధి సోకినట్లుగా కనిపెట్టబడింది. అందుకోసమై తనకు కీమోథెరపి చికిత్సను అందించగా, తలపైనున్న జుట్టంతా రాలిపోయి, గుండులాగ మారిపోయింది. చికిత్స తదనంతరం పాఠశాలకు వెళ్ళాల్సిన రోజు, తను ఆందోళనాభరితు రాలైపోయింది. తలపైన జుట్టులేకుండా ఈవిధంగా గుండుతో వెళితే, తోటి విద్యార్థినీవిద్యార్థులు తనను ఎగతాళి చేస్తారేమోననే భయం.

అయితే పాఠశాలలో ఆమెను ఆహ్వానించేందుకు సిద్ధంగానున్న స్నేహితు రాలు కేమరూన్ కూడ గుండు కొట్టించుకుని నిలబడివుంది. ఆ తదనంతరం ఆ తరగతికి చెందిన 80 మంది విద్యార్థినీవిద్యార్థులు మరియు కొంతమంది ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు కూడ మార్లీ ఆత్మన్యూనతాభావనతో వేదన చెందకూడదనే ఉద్దేశ్యంతో గుండులు కొట్టించుకున్నారు. దానినొక కార్యక్రమ ముగా నిర్వహించి, సుమారు 20 లక్షల రూపాయల నిధిని సేకరించి, రాచ పుండు చికిత్సకోసం మార్లీకి అందించారు. వారి యొక్క స్నేహ బంధం మార్లీని అమితంగా సంతోషపరిచింది.







## ''భయం లేక పోయినట్లయితే రండి!''

ఉద్యోగం నిమిత్తమై పొరుగూరుకు వెళ్ళి రైల్లో ఇంటికి తిరుగుపయనం మొదలుపెట్టింది పూజిత. ప్రాతఃకాలాన్నే 3 గంటలకు ఆమె ఊరుకు రైలు వస్తుంది. పగటిపూట వచ్చే రైల్లో టిక్కెట్ లభించనందువలన ఈవిధమైన పయనం. చరవాణిలో అలారమ్ పెట్టుకుని నిద్రపోయి నప్పటికీ, ఛార్జ్ అయిపోవడం వలన చరవాణి పరకరం ఆఫ్ అయిపోయింది. ఆలస్యంగా గభాల్న నిద్రలేచిన తను, తమ స్టేషన్ దాటిపోవడంతో, ప్రక్క స్టేషన్లో దిగడం జరిగింది.



'నాన్న స్టేషన్లో వేచియుంటారు, తను కనబడకపోతే ఆందోళన చెందుతారు' అనుకుంటూ వేదనాభరితురాలైపోయింది. దురదృష్టవశాత్తు ఆ చిన్న రైల్వేస్టేషన్లో, ఆ సమ యంలో ఒక్క ప్రయాణీకుడు కూడ కనబడలేదు. ట్యాక్సీ బుక్ చేసేందుకు కూడ ఆమె చర వాణి పరికరంలో ఛార్జ్ లేదు. స్టేషన్ బయట ఆటోలు కూడ లేవు. అయితే ఆక్కడ ఒకే ఒక కారు నిలబడివుంది. ఆ కారులోనున్న నడివయస్సు వ్యక్తి, ఆమె ఆందోళనను గమనించి, ఆమె దగ్గరకు వచ్చి విషయమేమిటని అడిగాడు. 'ఇతను కిడ్నాప్ చేసే మనిషా, సైకో హంత కుడా?'అని ఆమె భయపడినప్పటికీ, వేరేదారి లేకపోవడంతో, జరిగిన విషయాన్ని చెప్పింది.

తన చరవాణి పరికరాన్ని ఆమె చేతికి అందించిన ఆ వ్యక్తి, ''భయపడకమ్మా, నేను - నా భార్యను రైలు ఎక్కించేందుకు వచ్చాను. మీ నాన్నగారు వేచియున్న స్టేషన్ ఇక్కడ్నుంచి 10 కిలోమీటర్లు దూరమే. పావుగంటలో మనం అక్కడికి చేరుకోవచ్చు. నీకు భయంగా ఉన్నట్లయితే, ఆ చరవాణిలో మీ నాన్నగారితో మాట్లాడుతూనేవుండు. నేను, నిన్ను తీసు కెళ్ళి మీ నాన్నగారి దగ్గర వదులుతా''అని పిలుచుకుని వెళ్ళి, ఆమె తండ్రి దగ్గర వదలి పెట్టాడు. ''భద్రంగా ఇంటికెళ్ళండి''అని చెప్పి, మరుక్షణమే బయలుదేరి వెళ్ళిపోయాడు.



## ‘‘ఇది ఆయన అందించిన జీవితం!‘‘

ఒక యువకుడు, తన తాతను చూసేందుకు అప్పుడప్పుడు వస్తుండటాన్ని ప్రియ గమనించింది. అమ్మకు, నాన్నకు అతడిని గురించి బాగా తెలుసు. అతడు వచ్చేటప్పుడు అమ్మానాన్నకు, పిల్లలకు అంటూ ఏవేవో కొనుక్కుని వస్తుంటాడు. తాతతో ఎక్కువసేపు మాట్లాడి, సెలవు తీసుకుని వెళ్తుంటాడు. ‘ఈ వయస్సులో తాతకు ఒక స్నేహితుడు ఉన్నాడే!’అంటూ ప్రియ ఆట పట్టిస్తుంటుంది. ఆ తరువాతే ఆమెకు నిజం తెలిసింది!

తాత రైలు ఇంజిన్ డ్రైవర్‌గా పని చేశాడు. ఒకరోజు రైలుబండి కిందపడి ఆత్మహత్య చేసుకునేందుకు దూసుకొస్తోన్న ఆ యువకుడిని తాత కాపాడాడు. ప్రవేశపరీక్షలో (ఎంట్రెన్స్ టెస్ట్) ఎదురైన అపజయం వలన విరక్తిభావనలో మునిగిపోయిన ఆ యువకుడిని తమ ఇంటికి తీసుకొచ్చి, అతని మనస్సులో విజయాన్ని సాధిస్తాననే నమ్మకాన్ని బలపరిచాడు. ఆ తదనంతరం సదరు యువకుడు చక్కగా చదువుకుని, ఒక మంచి ఉద్యోగములో చేరి, జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకున్నాడు. ‘‘ఇది ఆయన అందించిన జీవితం’’ అంటూ తాతను తరచుగా వచ్చి కలుస్తూ, కృతజ్ఞతలను తెలియజేస్తుంటాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రియకు తన తాతగారిపట్ల మరింతగా గౌరవమర్యాదలు పెరిగాయి.



## ఎంతమందికి ఇవ్వవచ్చు?

బస్సులో ప్రయాణం చేస్తున్నాడు రవిప్రకాష్. అప్పుడు ఆ బస్సులోనున్న రేడియోలో ఒక పోటీకి ఇచ్చే బహుమతిని గురించి ప్రకటించబడింది. ‘ఒక కోటి రూపాయల బహుమతి’అనే ప్రకటనను వినగానే, రవిప్రకాష్ ప్రక్కనే కూర్చున్న కంటిచూపులేని వ్యక్తి నవ్వాడు. ‘‘ఎందుకు నవ్వుతున్నారు?’’అని రవిప్రకాష్ ప్రశ్నించగా, ‘‘విన్నారా, ఒక కోటి రూపాయల బహుమతి. ఆ బహుమతి లభించినట్లయితే స్నేహితులందరికీ వారు ఆశించినవన్నీ కొనిచ్చి, బహుమతులుగా అందించవచ్చు కదా? నేను వేయిమందికి అందిస్తాను’’అని చెప్పాడు.

రవిప్రకాష్ ఆశ్చర్యానికి లోనయ్యాడు. ‘బహుమతి దొరికితే, ఇల్లు కొనుక్కుంటాను, కారు కొనుక్కుంటాను, నగలు కొనుక్కుంటాను అని చెబుతుండేవారి మధ్య ఈ మనిషి ఈవిధంగా ఆలోచిస్తున్నాడే!’అనుకుంటూ సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాడు. తనకు కంటిచూపు వచ్చేందుకు శస్త్రచికిత్సను చేయించుకుంటానని కూడ చెప్పలేదు. స్నేహితులను గురించి ఆలోచిస్తోన్న అతని గొప్ప మనస్సును అవగతం చేసుకున్న రవిప్రకాష్ మనసారా అభినందనలతో నమస్కరించాడు.

## ఒకే రక్తం!

ఐదుగురు సోదరులతోపాటు పెరిగింది అనిత. మధ్య తరగతి సౌకర్యాలతో కూడిన కుటుంబం అయినప్పటికీ, అనిత ఏది కోరుకున్నప్పటికీ లభిస్తుంటుంది. సోదరులు చదివిన పాఠశాలలకంటే మంచి పాఠశాలలో చదివింది. వాళ్ళకంటే ఖరీదైన దుస్తులను కొనిపించుకుంటుంటుంది. అందరూ ఎక్కడ నిద్రపోతున్నప్పటికీ, అనితకు మాత్రం విడి గదిని అందిస్తుంటారు. అన్నయ్యలతో చిన్న చిన్న తగాదాలు ఎదురైనప్పుడు, తల్లిదండ్రులు అనితవైపే ఆదరణ చూపిస్తుంటారు. ‘‘తనతో పట్టువిడుపులతో ఉండవద్దా?’’అంటూ కుమారులను గదమాయిస్తుంటారు. అయితే అన్నయ్యలు అనితను ఆప్యాయతానురాగాలతోనే చూస్తుంటారు. ‘‘తనకు  ఎందుకు అంతటి ప్రత్యేకత?’’అని కూడ ప్రశ్నించరు.

కొన్నిరోజుల తరువాత ఒక బంధువు యథేచ్ఛగా అనితకు ఒక నిజాన్ని చెప్పాడు. ఆమె దత్తత తీసుకోబడిన బిడ్డ అని! కూతురు కావాలనే ఆశతో అనితను పసిబిడ్డగా ఉన్నప్పుడే దత్తత తీసుకున్నారు. అయితే ఈ నిజం అనితకు తెలియకూడదనే భావనతో వేరే ఊరుకు వచ్చి స్థిరపడ్డారు. ఈ విషయం తన అన్నయ్యలకు కూడ తెలిసినప్పటికీ, ఒక్కసారి కూడ తనను వేరే మనిషిగా చూడలేదనే విషయాన్ని తలుచుకుని అనిత కన్నీటిపర్యంతమైపోయింది.

ఈ విషయాన్ని కుటుంబసభ్యులందరితో పంచుకుంది. ‘‘నువ్వు మా కుటుంబంలో పుట్టకపోయినప్పటికీ, నువ్వు మా రక్తం’’అని చెప్పారు ఆ కుటుంబసభ్యులు. అయితే ‘ఈ నిజం తనకు తెలిసిపోయిందే?’అంటూ వేదనాభరితులైపోయారు.



# లక్ష్మీదేవి పాదముద్రలు!

నెలాఖరు రోజు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో అంగళ్ళను మూసివేస్తోన్న సమయంలో చెప్పుల దుకాణానికి వచ్చాడు ఒక యువకుడు. చక్కటి వస్త్రధారణతో, పాదాలకు బూట్లను ధరించి ఆకర్షణీయంగా ఉన్నాడు. ''రండి బ్రదర్, ఏం కావాలి?'' అని దుకాణా దారుడు అడిగాడు.

''బ్రో... మా అమ్మకు చెప్పులను కొనాలని వచ్చాను బ్రో. మంచి నాణ్యమైన చెప్పులను చూపించండి'' అని అడిగాడు ఆ యువకుడు.

''అమ్మగారు వచ్చారా?''

''లేదు బ్రో... అమ్మకు తెలియకుండా సర్‌ప్రైజ్‌గా ఈ చెప్పులను కొనివ్వాలనుకుంటున్నాను''

''సరే, మీ అమ్మగారి పాదాలసైజు చెప్పండి బ్రదర్''

ఆ యువకుడు తన పర్సును తెరిచి, అందులో మడిచిపెట్టుకున్న కాగితాన్ని తీసుకున్నాడు. అందులో తన తల్లి పాదాల కొలతలను ఖచ్చితంగా చిత్రీకరించాడు.

''బ్రదర్, నేను అడుగుతున్నది ఇది కాదు. చెప్పుల కొలతలకు ఒక నెంబర్ ఉంటుంది కదా, ఆ నెంబర్ చెప్పు''

ఆ యువకుడు సందిగ్ధతకు లోనయ్యాడు. ఆ తరువాత, ''లేదు బ్రో, ఇప్పటివరకు మా అమ్మ చెప్పులను తొడుక్కుని నడిచిందే లేదు. అందుకే నాకు సైజు గురించి తెలియదు''

దుకాణాదారుడు ఆశ్చర్యానికి లోనయ్యాడు. ''ఏంటి బ్రదర్... మీ అమ్మగారు ఏం చేస్తుంటారు?''

''మా అమ్మ ఐదు ఇళ్ళల్లో పనులను చేస్తుంటారు. పాత్రలను కడుగుతూ, బట్టలను ఉతికి, ఇంటిని శుభ్రం చేస్తుండే పనులు. ఆ సంపాదనతో నన్ను పెంచి పెద్దజేసింది. చదివించింది. నేను ఉద్యోగములో చేరి, ఈరోజే నా మొదటి నెల జీతాన్ని అందుకున్నాను. అందుకే ఊరుకు వచ్చాను. అమ్మకు మంచి చీరలు లేవు. అందుకే నాలుగు చీరలను కొన్నాను. కాళ్ళకు చెప్పులు లేకుండా కష్టపడుతోంది. అందుకే మా అమ్మకు తెలియకుండా చెప్పులను కొనివ్వాలని...'' అని చెప్పాడు.

''మీకు నెల జీతం ఎంత బ్రదర్?''

''నెలకు 20 వేలు జీతం బ్రో. గదికి అద్దె, భోజనం ఖర్చులు, రానూ పోనూ ఖర్చులు అంటూ నెలకు 10 వేల రూపాయలు ఖర్చవుతున్నాయి. మిగతా పదివేలు చేతుల్లో ఉన్నాయి. ఇకమీదట అమ్మ పనులను చేయాల్సిన అవసరం లేకుండా చూసుకుంటాను'' అని చెప్పాడు.

తన తల్లికోసం వేయి రూపాయలను చెల్లించి మంచి చెప్పులను కొన్నాడు. ''ధర ఎక్కువగా ఉంది కదా? ఫర్వాలేదా?'' అని అడిగాడు సదరు దుకాణాదారుడు. ''నో ప్రాబ్లమ్ బ్రో. అమ్మ ఈ చెప్పులను చూసి సంతోషిస్తుంది'' అని చెప్పాడు సదరు యువకుడు.

బిల్లు మొత్తాన్ని చెల్లించి, చెప్పులను తీసుకుని అతను బయలు దేరుతున్నప్పుడు, దుకాణాదారుడు మరలా పిలిచాడు. ఇంకొక జత చెప్పులను అందించాడు. ''వీటిని కూడ మీ అమ్మగారికి ఇవ్వండి. మీ అన్నయ్యగా నేను అమ్మగారికి ఇచ్చినట్లుగా అనుకోండి'' అని చెప్పాడు. ఆ యువకునికి ఆశ్చర్యం!

కాసేపు ఆలోచనలో మునిగిపోయిన ఆ యువకుడు, ఆ తదనంతరం చెప్పులను తీసుకున్నాడు. ఆ దుకాణాదారుడు ''మీ అమ్మగారి పేరు ఏమిటి?'' అని అడిగాడు. ''లక్ష్మి'' అని జవాబిచ్చాడు ఆ యువకుడు. ''మీ అమ్మగారి పాదాలను చిత్రించి ఒక పేపర్‌ను తీసుకొచ్చావుకదా? దానిని నాకు ఇస్తావా?'' అంటూ దుకాణాదారుడు అభ్యర్థించాడు.

అతను ఆ పేపరును ఇచ్చి సెలవు తీసుకున్నాడు.

ఆ పేపరును కళ్ళకు అద్దుకున్న దుకాణాదారుడు, దానిని తీసుకెళ్ళి దుకాణంలోని పూజ గదిలో పెట్టి, ''కుమారుని కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన అదృష్టలక్ష్మి యొక్క పాదముద్రలు ఇవి. వీటిని ఇక్కడ పెట్టుకుని పూజిస్తే, మన వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతుంది'' అని తన కుమారునికి చెబుతూ పూజ చేశాడు. ●



# పరిష్కారాన్ని అందించే ఔదార్యము!

తల్లిదండ్రుల మాటలను వినకుండా చెట్టుపైకి ఎక్కి, క్రిందపడి గాయపడ్డాడు ఒక బాలుడు. అతడిని ఆసుపత్రిలో చేర్పించి, ఒక విధంగా గాయాలను మాన్పించడం జరిగింది. అతడిని ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకెళ్తున్నప్పుడు, ఆ బాలుడు తండ్రితో, ''డాడీ! ఇక్కడున్న వాళ్ళందరికీ నేనంటే ఎంత ప్రేమో తెలుసా? డాక్టర్లు, నర్సులు, అటెండర్లు అందరూ, నా ఆరోగ్యాన్ని గురించి ఎంతో అక్కరతో అడిగారు. నేను ఏది అడిగినా వెంటనే ఇచ్చారు. అప్పుడప్పుడు దుప్పట్లను మార్చుతుంటారు. సరైన టైమ్‌కు అన్నం పెడుతుంటారు. అయితే, మీరూ - మమ్మీ నన్ను ఎప్పుడూ తిడుతూనేవుంటారు. అందుకే నాకు ఇంటికి రావాలంటే ఇష్టంగా లేదు''అని చెప్పాడు.

ఆ బాలుడు ఈవిధంగా చెబుతున్నప్పుడు, ఒక అటెండర్ వచ్చి, ఒక కాగితాన్ని తండ్రి చేతికి అందించాడు. దానిని చూసిన బాలుడు, ''ఇదేమిటి?''అని అడిగాడు. అందుకు ఆ తండ్రి నిదానంగా, ''నువ్వు ఇప్పటిదాకా వాళ్ల ప్రేమాభిమానాలను గురించి చెప్పావు కదా? ఆ ప్రేమాభిమానాల కోసం మనం చెల్లించాల్సిన డబ్బు... ఆసుపత్రి బిల్లు!''అంటూ వివరించాడు.

ఈవిధంగానే ప్రేమాభిమానాలను, అక్కరను పలువురు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. పవిత్రమైన నది దగ్గరకు రోజూ కొన్నివేల మంది వచ్చి, అందులో స్నానం చేస్తుంటారు. ఇంకొంతమంది ఆ పవిత్రమైన నదిలో కాలుష్యకారకాలైన వ్యర్థాలను కలుపుతుంటారు. ఎవరు ఏవిధంగా చేసినప్పటికీ దానిని ఆ నది ఏమాత్రం పట్టించుకోదు. నిరంతర ప్రవాహంతో అందరినీ ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ పుణ్యాన్ని ప్రసాదిస్తుంటుంది.

శ్రీకృష్ణభగవానుడు తన భక్తులను దానం చేసిన విషయాన్ని వివరించే కథ ఇది... ధనవంతుడైన ఓ శ్రీకృష్ణభగవానుని భక్తుడున్నాడు. అతనికి కాళ్ళల్లో ఏదో సమస్య ఉన్నందువలన నడిచేందుకు కుదరడం లేదు. ఈ సమస్య ఆ ధనవంతుడిని వేదనలో ముంచేస్తోంది. అయితే అతను 48 రోజులపాటు శ్రీకృష్ణభగవానుడిని ప్రార్థిస్తే ఆయన సమస్యకు పరిష్కారం లభిస్తుందని కొంతమంది చెప్పారు.

అదేవిధంగా ఒక నిరుపేదయైన శ్రీకృష్ణభగవానుని భక్తుడున్నాడు. అతని కూతురుకి పెండ్లి చేయాలని ప్రయత్నిస్తున్నాడు. మంచి సంబంధం ఏర్పడింది. కానీ, పెళ్ళి ఖర్చులకు, నగలను కొనేందుకు అతని దగ్గర డబ్బులు లేవు. 48 రోజులపాటు అతను శ్రీకృష్ణభగవానుని ప్రార్థిస్తే, సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఒకతను చెప్పాడు.

48వ రోజు ప్రాతఃకాలాన్నే ధనవంతుని కలలో కనిపించిన శ్రీకృష్ణభగవానుడు, ''ఒక సంచి నిండుగా బంగారపు నాణేలను తీసుకెళ్ళు. ఆలయం కొలను ఒడ్డున సంచిని పెట్టి, నన్ను ప్రార్థిస్తూ కొలనులో స్నానం చేయగలవు''అని చెప్పాడు. అదేవిధంగా నిరుపేద భక్తుని కలలో కనిపించిన శ్రీకృష్ణభగవానుడు ''ఆలయం కొలను ఒడ్డున ఒక సంచి ఉంటుంది. దానిని తీసుకుని వెనక్కి తిరిగి చూడకుండా పరుగులు పెడుతూ ఇంటికి చేరుకోగలవు''అని చెప్పాడు.

రెండు సంఘటనలు జరిగాయి. తనకోసం కొలను ఒడ్డునున్న సంచిని తీసుకున్న నిరుపేద భక్తుడు పరుగులు పెడుతుండటాన్ని చూసిన ధనవంతుడైన భక్తుడు, కొలనులోనుంచి బయటకు వచ్చి, అతడిని వెంబడించసాగాడు. కానీ, వెనక్కి తిరిగి చూడకుండా పరుగులు పెడుతోన్న ఆ నిరుపేద భక్తుడిని పట్టుకునేందుకు కుదరలేదు. అప్పుడే ఆ ధనవంతునికి నిజం అవగతమయ్యింది. నడిచేందుకే కుదరని ఆ ధనవంతుడు, ఆ శ్రీకృష్ణభగవానుని ఔదార్యంతో, తన అనారోగ్య సమస్యల నుంచి బయటపడి పరుగులు పెట్టే స్థాయికి శక్తిని పొందాడు. నిరుపేద భక్తుడు, తన కూతురు పెళ్ళిని చక్కగా జరిపించేందుకైన డబ్బులను పొందాడు. ఈవిధంగా తన ఇద్దరు భక్తుల సమస్యలకు ఔదార్యంతో తగిన పరిష్కారాలను అనుగ్రహించాడు.



# మీ యొక్క స్వభావం ఏమిటి ?

ఇద్దరు సన్యాసులు నదిలో స్నానం చేయసాగారు. అప్పుడు నదిలో ఒక తేలు మునిగిపోతూ అవస్థలు పడసాగింది. ఆ దృశ్యాన్ని చూసిన ఒక సన్యాసి, దానిని నీళ్ళతోపాటు తన దోసిట్లో పట్టుకుని ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నించాడు. మరణభయంతోనున్న ఆ తేలు, అతడి చేతిని కుట్టింది. నొప్పిని భరించలేకపోయిన ఆ సన్యాసి చేతిని విదిలించడంతో, ఆ తేలు మరలా నీళ్ళల్లో పడి అవస్థలు పడసాగింది. ఆ సన్యాసి మరలా తేలును పట్టుకుని, ఒడ్డున వదిలేయడానికి ప్రయత్నించగా, అది మరలా అతని చేతిని కుట్టింది. అయినప్పటికీ అతను నొప్పిని తట్టుకుంటూ, ఆ తేలును భద్రంగా ఒడ్డుకు చేర్చాడు.

ఇంకొక సన్యాసి అతనివైపు చూసి నవ్వుతూ, ''తేలు నిన్ను కుడుతోంది. అయినా దానిని కాపాడేవే?''అని ప్రశ్నించాడు. ''ఆ తేలుకు నేను దానిని కాపాడేందుకు పట్టుకున్నానని తెలియదు. అందుకనే కుట్టింది. తేలు యొక్క స్వభావం కుట్టడమే కదా? నా స్వభావం కాపాడటం! మీ యొక్క స్వభావం ఏమిటి?''అని ప్రశ్నించాడు మొదటి సన్యాసి. సాయాన్ని అందుకునేవారు ఏవిధంగా ఉన్నప్పటికీ, అతనికి సాయం చేసే వ్యక్తి ఎలాంటి స్వభావాన్ని కలిగివుండాలనే విషయాన్ని అవగతం చేసే కథ ఇది.

ఇది ఇంకొక కథ. ఒక రాజు వేటాడేందుకు అడవికి వెళ్ళినప్పుడు, తన పరివారం నుంచి విడిపోయి ఒంటరిగా వెళ్ళాడు. ఓ పులి, రాజుపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తుండగా, అటుగా వచ్చిన ఒక సన్యాసి ఈటెను విసిరి, ఆ పులిని చంపి, రాజును కాపాడాడు. అడవి ప్రక్కనే ఒక ఆశ్రమాన్ని నిర్మించుకుని ఉంటున్నాడు ఆ సన్యాసి.

తన ప్రాణాన్ని కాపాడిన ఆ సన్యాసిని, అప్పట్నుంచి తరుచుగా వస్తూ సందర్శించసాగాడు ఆ రాజు. పరిపాలనకు సంబంధించి తగిన సలహాలను అడుగుతుంటాడు. ఆశ్రమానికి వస్తున్న ప్రతిసారి, ''నేను మీకు ఏం చేయాలో చెప్పండి''అంటూ సన్యాసిని అడుగుతుంటాడు. అందుకు ఆ సన్యాసి, ''నాకు ఆ దేవుడు అన్నింటినీ అందించాడు. ఇవి తప్ప నాకేమీ అవసరం లేదు''అని నవ్వుతూ జవాబిస్తుంటాడు.

ఒకరోజు సన్యాసిని చూసేందుకు వచ్చిన రాజు, ''ఈరోజు మీరు నా దగ్గర నుంచి దేనినైనా స్వీకరిస్తేనే, తిరిగి నా రాజభవనానికి వెళ్తాను. లేకపోతే ఇక్కడే ఉంటాను ''అంటూ ఆ సన్యాసి ముందు కూర్చున్నాడు. ఆయనవైపు చూసి నవ్విన సన్యాసి, ''సరే, నువ్వు నాకు ఏదైనా చేయాలనుకుంటున్నావు. కాబట్టి ఒక పని చెయ్. ఈ ఈగలు నన్ను ప్రశాంతంగా ధ్యానం చేయనీయకుండా ఇబ్బందులు పెడుతున్నాయి. ఇవి నా దగ్గరకు రానీయకుండా చూసుకో''అని చెప్పాడు. రాజు ఒక విసనకర్రను తీసుకుని ఈగలను తరిమాడు. కానీ, కొంచెం దూరం వెళ్ళినట్లుగా వెళ్ళి, మరలా వచ్చి సన్యాసిపై వచ్చి వాలిపోసాగాయి. వాటిని తరిమేందుకు కుదరనే కుదరలేదు.

రాజుకు విసుగ్గా అనిపించింది. 'నేను ఈ రాజ్యానికే మహా రాజును. ఎంత ధనం కావాలని అడిగినా ఇచ్చేవాడిని. ఎంత భూమిని అడిగినప్పటికీ ఇచ్చేవాడిని. ఎంతటి పెద్ద ఆశ్రమం కావాలని అడిగినప్పటికీ, నిర్మించి అందించేవాడిని. ఈవిధంగా దేనిని అడగకుండా, ఈగలను తరుమగొట్టమని అడుగుతున్నాడే? ఈ ఈగలు కూడ వెళ్ళిపోకుండా తిరిగి తిరిగి వస్తున్నాయే?' అని మనస్సులో భావించాడు.

ఆ రాజు భావించిన విషయాన్ని అవగతం చేసుకున్న సన్యాసి కళ్ళు తెరిచి చూసి నవ్వాడు.

''ఇదే నీ సమస్య రాజా! నీ హృదయం నాకు సాయం చేయాలని భావిస్తోంది. అయితే నీ మనస్సునిండుగా గర్వాతిశయం ఉంది. 'నేను ఈ రాజ్యానికే మహారాజును. కానీ, ఇతను నా దగ్గర ఏమీ తీసుకోవడం లేదే?' అనే అహంభావం నీ మనస్సులో ఉన్నది. ఆ గర్వాన్ని అణిచివేసేందుకే, నువ్వు చేయలేని పనిని చేయమని చెప్పాను.

సాయం చేస్తున్నప్పుడు గర్వం తగదు. 'మనం ఇతనికి సాయం చేస్తున్నాము' అని చాలా గొప్పగా భావిస్తూ, ఎవరికీ ఏమీ చేయవద్దు. 'ఈ సాయాన్ని చేసేందుకు మనకు అవకాశం లభించింది' అనే భావనతో చేయాలి. ఆ దేవుని ఉపకరణంలాగ ఉంటూ దీనిని చేస్తున్నాము అని భావించు'' అంటూ వివరించాడు ఆ సన్యాసి. సాయం చేసే వారికి వుండాల్సిన మనస్తత్వాన్ని గురించి ఆ రాజు అవగతం చేసుకున్నాడు.

**సా**యం చేస్తుండే మనోభావన ఏవిధంగా ఏర్పడుతుందనే విషయాన్ని వివరించే యదార్థ సంఘటన ఇది...మంచువర్షం కురుస్తుండే ఒక దేశంలోని ప్రాథమిక పాఠశాల. ఒకరోజు ఆ పాఠశాల ద్వారం ముందు పది కంబళి కోటులు వ్రేలాడదీయబడివున్నాయి. శీతాకాలంలో ఆ ప్రాంతంలో విపరీతమైన మంచువర్షం కురుస్తుంటుంది. కోటు ధరించకుండా బయటకు వెళ్ళి, మంచుగడ్డ కట్టి చనిపోయినవారు కూడ ఉన్నారు. అందువలన, నిరుపేదలు కూడ కష్టపడి ఎలాగోలా కంబళి కోటులను కొనుక్కుంటుంటారు. ఆ దేశంలో కంబళికోటు అనేది ప్రాణాలను కాపాడే ఒక వస్తువు. దానిని కొనుక్కునేందుకు డబ్బులను ప్రోగుచేస్తుంటారు.

అటువంటి ఊరులో పాఠశాల ద్వారం ముందు కంబళికోటులు ఉన్నట్లయితే ఆందోళన మొదలవుతుంది కదా! 'ఎవరైనా దుకాణంలో నుంచి దొంగిలించి తీసుకుని వచ్చి, ఇక్కడ తగిలించారా?' అనే సందేహముతో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు వాటిని చూస్తుండగా, పలువురు పేద విద్యార్థినీవిద్యార్థులు పరుగులు పెట్టుకుంటూ వచ్చి ఆ కంబళికోటులను తీసుకున్నారు.

ఆ తరువాతి వారములో కూడ అదేవిధంగా పది కోటులు పాఠశాల ముందు తగిలించబడివున్నాయి. మంచి కోటులు లేని మిగతా విద్యార్థినీవిద్యార్థులు వచ్చి ఆ కోటులను తీసుకున్నారు. ఈ విధంగా ఆ పాఠశాలలోని విద్యార్థినీవిద్యార్థులందరకీ కోటులు లభించగానే, బస్టాండు ప్రక్కనే కోటులు వ్రేలాడదీయబడినాయి.

ఊరంతా ఈ విషయాన్ని గురించే మాట్లాడుకోసాగారు. ఒక పోలీసు అధికారి సి.సి.టీ.వీ కెమెరా దృశ్యాలను పరిశీలించి, కంబళి కోటులను తగిలిస్తోన్న వ్యక్తిని కనిపెట్టాడు. అతను గొప్ప ధనవంతుడు ఏమీ కాదు. 50 యేళ్ళ వయస్సులోనున్న ఒక సాధారణమైన వ్యాపారి.

ఈవిషయమై ఒకరోజు అతడిని పిలిపించి, విచారణ చేయగా, తను ఎందుకు ఆవిధంగా చేస్తున్నాడే విషయాన్ని వివరించాడు.

''ఒకరోజు రాత్రి, నా కుమారుడు నాపై కోపగించుకుని ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. ఆ కోపావేశంలో కోటును ధరించకుండా




వెళ్ళాడు. నేను కూడ తనకు ఆ విషయాన్ని గుర్తు చేయడాన్ని మరచిపోయాను. తను బిడియస్తుడు. ఎవరినైనా సాయం అడిగేందుకు బిడియంతో, మంచువర్షంలో తడిసిపోయి చనిపోయాడు. తన కోసం తీసుకున్న జీవితభీమా పథకానికి చెందిన డబ్బులు నా చేతికి అందాయి. ఆ డబ్బులతో కోటులను కొని ఉచితముగా పంపిణీ చేస్తున్నాను. నా కుమారునిలాగ బిడియంతో ఏ ఒక్కరూ కోటులను తీసుకోకుండా ఉండిపోకూడదు కదా! అందుకే నేనెవరో తెలియకుండా అందరికీ కోటులను అందిస్తున్నాము'' అని వివరించాడు.

తీసుకునేవారి మనస్సులలో ఆత్మన్యూనతాభావం తలెత్తకుండా సాయాలు చేయాలనే విషయాన్ని చాలా సాధారణంగా అవగతం చేసాడు సదరు వ్యాపారి. అతని దాతృత్వభావన సదరు పోలీసు అధికారులకు అవగతమయ్యింది.



# ఆహారం అవగతం చేసే దానం!

విడిగా ఒక గదిని బుక్ చేసుకుని, బస చేస్తూ ఐ.ఏ.ఎస్ పరీక్షకు చెందిన కోచింగ్ క్లాసులకు వెళ్ళసాగాడు రాము. దారిలోనున్న ఒక మెస్‌లో ఉదయపు అల్పాహారాన్ని భుజించి తరగతికి వెళ్తుంటాడు. తిరిగి వచ్చేందుకు రాత్రి అవుతుంటుంది. కొన్ని రోజులుగా ఆ మెస్‌లో భోజనం చేస్తుండటం వలన ఆ మెస్ యజమాని ఒక విధంగా పరిచయమయ్యాడు.

నిన్న ఆలస్యమైనందువలన గబగబ బయలుదేరాడు. మెస్‌లో పెసరట్టును కొనుక్కుని జేబులో చేయి పెట్టినప్పుడే అతడికి విషయం అర్థమయ్యింది. కొత్తగా ధరించిన ఫ్యాంటులో పర్సును పెట్టుకోవడం మరచిపోయాడు. చరవాణి పరికరాన్ని వెనుకనున్న తొడుగులో వెదికి చూశాడు. మామూలుగా చిల్లర నోటులను దానిలో పెడుతుంటాడు. ప్రస్తుతం ఆ చిల్లరనోటులు కూడ లేవు.

అతని ఆందోళనను చూసిన మెస్ యజమాని, ‘‘ఏమైందయ్యా? చట్నీ, సాంబారు ఇంకా ఏమైనా కావాలా?’’ అని అడిగాడు. అందుకు అతను సందిగ్ధతతో ‘‘లేదన్నా, తొందరగా బయలుదేరుతూ పర్సును తీసుకుని రావడం మరచిపోయాను. డబ్బులు లేవు. ఈరోజు తింటోన్న పెసరట్టుకు రేపు డబ్బులను ఇవ్వొచ్చా?’’ అని అడిగాడు. అందుకు సదరు యజమాని నవ్వుతూ, ‘‘ఫర్వాలేదు. ఈరోజు నువ్వు తినేది నేను అందించే ట్రీట్ అని అనుకో’’ అని చెప్పాడు. అతనికి అప్పుడే మనస్సు శాంతిగా అనిపించింది. డబ్బులు లేకుండా తినడము వలన రాము ఇబ్బంది పడకూడదని, అతడిని ఎప్పటికంటే ఇంకా బాగా పట్టించుకుని వడ్డింపజేశాడు సదరు మెస్ యజమాని.

ఇవాళ మెస్‌కు వచ్చిన రాము, నిన్నటి పెసరట్టుకు కూడ చేర్చి డబ్బులను అందించాడు. ‘‘ఏంటయ్యా నువ్వు? నేను నిన్నే అది నేను అందించిన ట్రీట్ అని చెప్పాను కదా? దానికి ఎందుకు డబ్బులను ఇస్తున్నావు?’’ అంటూ సగం డబ్బులను జేబులో పెట్టాడు మెస్ యజమాని. ఆరోజు సదరు మెస్‌లో భోజనం ఎప్పటికంటే మరింత రుచిగా అనిపించింది రాముకు!

కార్యాలయ సమయం ముగియగానే ఇంటికి చేరుకున్నాడు జయదేవ్. ఇంట్లోని వాళ్లందరూ ఊరుకు వెళ్ళడంతో బయటే భోజనం చేయాల్సిన పరిస్థితి. ఇంటికి వచ్చే మార్గంలో ఒక చిన్న భోజనశాల ఉంది. భార్య - భర్త అంటూ దంపతులు నిర్వహిస్తోన్న ఆ భోజనశాలలో అల్పాహారం శుభ్రంగా, రుచిగా ఉంటుండటం వలన ఇంట్లో ఎవ్వరూ లేనప్పుడు, అక్కడ భోజనం చేయడం జయదేవ్‌కు అలవాటు. కొన్ని కొన్ని రోజులలో అక్కడ్నుంచి ఇంటికి పార్శిల్‌ను తెచ్చుకుంటుంటాడు.

ఈరోజు జయదేవ్ అక్కడే భోజనం చేసేందుకు వెళ్ళాడు. ఎప్పటికంటే జనం అధికంగా ఉన్నారు. ఆ దంపతులు ఉరుకులు, పరుగు

లతో వడ్డించసాగారు. జయదేవ్ పెసరట్టుని తీసుకుని తినడానికి మొదలుపెట్టినప్పుడు, కాస్తంత దూరములో నిలబడివున్న మహిళను చూశాడు. భుజంపై ఒక చిన్నారిని ఎత్తుకుని నిలబడివుంది. తనను చూస్తే దయనీయంగా అనిపించింది. ఆకలితో అల్లాడుతోన్న ఆమె, సందిగ్ధతతో కొంతమందికి తన కడుపును తాకి చూపుతూ యాచకం చేయసాగింది.

ఒక పెద్ద గుంపు మధ్య ఆ మహిళను చూసిన భోజనశాల యజమాని, త్వరితంగా ఒకపార్శిల్‌నుకట్టి, తీసుకెళ్ళిఆమెకుఇచ్చివచ్చాడు. జయదేవ్ తినడం ముగించిన పిదప, ''ఆమెకు మీరు అందించిన ఇడ్లీ డబ్బులను కూడ కలిపి నేను చెల్లిస్తాను''అని చెప్పాడు. సదరు భోజనశాల యజమాని నవ్వుతూ వద్దని చెప్పి, భోజనశాలలో కూర్చుని వున్న తన పిల్లలను చూపించాడు. ''వాళ్ళు ఇక్కడకు వచ్చి వ్యాపార మెలకువలను నేర్చుకోవడం కంటే, ఇటువంటి మంచి విషయాలను మమ్మల్ని చూస్తూ నేర్చుకోవాలి సార్! అప్పుడే మంచి పద్ధతులతో పెరుగుతారు''అని జవాబిచ్చాడు.

నిరుపేద కుటుంబంలో పుట్టి, తండ్రిని కోల్పోయి, అమ్మ కష్టార్జితంతో చదువుకుంటూ కళాశాలలో చేరాడు ధనుష్. కళాశాలకు వెళ్తోన్న పలు రోజులలో మధ్యాహ్న భోజనానికి అతని దగ్గర డబ్బులే ఉండవు. సాయంత్రంపూట ఆకలితోనే ఇంటికి చేరుకుంటుంటాడు. ఇంట్లో ఏదైనా తినుబండారం ఉన్నట్లయితే తింటాడు. లేకపోతే రాత్రిపూట మాత్రమే భోజనం చేసేందుకు కుదురుతుంటుంది.

కళాశాలలో చదువుకుంటున్నప్పుడే అతను పార్ట్‌టైం ట్యూషన్‌ను చెబుతూ సంపాయించి, ఆ డబ్బులు ఇంటి ఖర్చులకు ఇస్తుంటాడు. కోచింగ్ సెంటర్‌లో ట్యూషన్ చెప్పేందుకు వెళ్తున్నప్పుడు, దారిలో ఒక బజ్జీకొట్టును దాటుకుని వెళ్తుంటాడు. ఆకలితోనున్న రోజులలో అక్కడ బజ్జీలను తిందామని అతనికి అనిపిస్తుంటుంది. అయితే చేతిలో డబ్బులుండవు. వేరే దారిలేక ఆ కొట్టును దాటి వెళ్తుంటాడు.

ఒకరోజు కోచింగ్ సెంటర్‌లో జీతాన్ని తీసుకుని వస్తున్నప్పుడు అతనికి బజ్జీలను తినాలనే ఆశ. ఆ జీతం డబ్బులలో 20 రూపాయలను తీసుకుని, బజ్జీలను కొనుక్కుని తిని, ఆ విషయాన్ని గురించి అమ్మకు చెబుదామనుకున్నాడు. బజ్జీలను తిన్నాడు. అయితే డబ్బులు తగ్గితే అమ్మ కన్నీటిపర్యంతమైపోతుందేమోనని భయపడ్డాడు. బజ్జీల కొట్టులో జనం ఎక్కువగా ఉండటం వలన కొట్టు యజమాని అతడిని పట్టించుకోలేదు. కాసేపు అక్కడే నిలబడి, డబ్బులను చెల్లించకుండా అక్కడ్నుంచి బయటపడ్డాడు. ఎప్పుడూ జనంతో నిండిపోతుండే ఆ కొట్టులో, ఆ తరువాత ఆకలిగా అనిపించినప్పుడు, ఆ కొట్టుకు వెళ్ళి బజ్జీలను తిని, డబ్బులను చెల్లించకుండా బయటపడటం అతనికి అలవాటైపోయింది.



సంవత్సరాలు దొర్లిపోగా, ప్రస్తుతం ధనుష్ ఒక ఐ.టీ. కంపెనీలో మంచి ఉద్యోగంలో చేరాడు. మొదటి నెల జీతం తీసుకోగానే సొంతూరుకు వచ్చాడు. దారిలోనున్న బజ్జీకొట్టుకు వెళ్ళి తిన్నాడు. ఆ కొట్టు యజమానికి 500 రూపాయలను అందించాడు. ''రెండు బజ్జీలను తిని, 500 రూపాయలను ఇస్తే ఎలాగ? మా దగ్గర చిల్లర లేదే?'' అంటూ కొట్టు యజమాని ప్రశ్నించగా, ''చిల్లర తరువా తీసుకుంటానులే''అని చెప్పి అక్కడ నుంచి బయటపడ్డాడు ధనుష్.

ఆ చిల్లర డబ్బులను అతను మరలా వసూలు చేయడు. ఊరుకు వచ్చినప్పుడల్లా ఈవిధముగానే చేస్తుంటాడు. కొన్ని అప్పులు మెల్ల మెల్లగానే తీర్చబడుతుంటాయి. •

## ప్రముఖుల స్పందన

ఇటీవల నేను వందేభారత్ రైల్లో పయనిస్తున్నప్పుడు 'తేటతెలుపు' మాసపత్రికను చదవడం జరిగింది. ఇవాళ తెలుగు సాహితీ గమనంలో వార, పక్ష, మాసపత్రికలు తగ్గిపోవడం చాలా బాధాకరం. గతములో ఉన్నటువంటి చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు వంటి పిల్లల పత్రికలు, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి వంటి వారపత్రికలు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి. అయితే ప్రస్తుతం వ్రేళ్ళతో లెక్కపెట్టే పత్రికలే మిగిలాయి. ఇటువంటి సమయములో 'తేటతెలుపు' మాస పత్రిక తెలుగు భాషకు ఒక కాంతిరేఖలాగ నాకు కనిపించింది.

ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షునిగా ఈ సరికొత్త మాస పత్రికను నేను, తెలుగువారి పక్షాన స్వాగతిస్తున్నాను. ఈ పత్రిక ద్వారా తెలుగు భాషా వికాసము, విజ్ఞానసంపద, తెలుగు ప్రజలకు అందాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ పత్రిక యాజమాన్యానికీ, సంపాదకవర్గానికి నా హృదయ పూర్వక అభినందనలు.

***– డాక్టర్. గజల్ శ్రీనివాస్***
***అధ్యక్షులు,***
***ఆంధ్ర సారస్వత పరిషత్.***

తేటతెలుపు మాసపత్రిక ద్వారా ఒక్కొక్క నెల, ఒక ప్రత్యేక విషయానికి సంబంధించిన వ్యాసావళిని అందించడం చాలా ఉపయుక్తంగా ఉంది. అభినందనలు.

***– ప్రొఫెసర్. జి. సత్యనారాయణ, విజయవాడ.***



## సాయపడని జీవితం అర్థవంతమైనది కాదు!

'ఫ్రాంక్ వీడియో' అంటూ కొంతమంది చేస్తుంటారు. దూరంగా కెమెరాను పెట్టి, ఎవరి దగ్గరికైనా వచ్చి, వినోద భరితమైన చేష్టలను చేస్తూ, వీడియో తీస్తుండే పని ఇది. అమెరికాలో రైస్మ్యాన్ అనే యూట్యూబర్ కొన్ని కొన్ని మంచి విషయాలకోసం ఈవిధమైన వీడియోలను తీస్తుం టాడు. దేనినైనా తప్పుగా చేసినట్లుగా నటించి, ఒకరిలోని మానవత్వాన్ని బహిర్గతం చేయడం అతనికి అలవాటు.

నగరంలో రద్దీగానున్న ఒక సిగ్నల్ ప్రాంతములో ఒక తను, ''నేను సొంతిల్లు లేని మాజీ సైనికవీరుడను. సాయం చేయండి'' అంటూ వ్రాయబడిన ఒక అట్టను పట్టుకుని యాచించసాగాడు. అతని దగ్గరకెళ్ళిన రైస్మ్యాన్ కొంచెం డబ్బులను దానం చేసి, ''నా సోదరుడు కనిపించుట లేదు. ఇదే అతని ఫోటో. ఎక్కడైనా చూస్తే చెప్పండి'' అని చెప్పి, ఒక అట్టపై ఛాయాచిత్రాన్ని అతికించి, 'కనబడుట లేదు' అని వ్రాసి అతని చేతులలో పెట్టి, అక్కడ్నుంచి ప్రక్కకు వెళ్ళి దాక్కుని సదరు మాజీ సైనికవీరుడిని గమనించసాగాడు.

ఆ అట్టను కాసేపు చూసిన సదరు మాజీసైనికుడు, తను సాయం అడుగుతోన్న అట్టను ప్రక్కనపెట్టి, 'కనబడుట లేదు' అట్టను పట్టుకుని అందరికీ చూపించసాగాడు. చాటుగా దాక్కుని ఆ విషయాన్ని గమనించిన రైస్మ్యాన్, అతని దగ్గరకెళ్ళి కారణాన్ని అడిగాడు. అందుకు సదరు మాజీసైనిక వీరుడు, ''మీరు సోదరుడు కనబడటం లేదని వేదనపడుతున్నారు. ఈ సమయములో మీకు సాయం చేయకపోతే, ఈ జీవితానికి ఏమైనా అర్థం ఉంటుందా?'' అంటూ మానవీయతతో జవాబిచ్చాడు.

అప్పుడు తన శోధనను గురించి చెప్పిన రైస్ మ్యాన్ అతనికి నమస్కరించి, బహుమతిని అందించి వెళ్ళాడు.

## ఇది కూడ దాతృత్వమే!

ఒక పాఠశాల ప్రక్కనే ఓ ముసలావిడ ఇడ్లీకొట్టును పెట్టింది. ఇంట్లో అల్పాహారాన్ని వండేందుకు ఆలస్యమైనప్పుడు కొంత మంది పిల్లలు, ఆ ఇడ్లీకొట్టులో తిని పాఠశాలకు వెళ్తుంటారు. ఒక రోజు ప్రధానోపాధ్యాయుడు ఆవైపు వస్తున్నప్పుడు, ఇద్దరు బాలికలు ఆ ముసలావిడ ఇడ్లీకొట్టులో పనులను చేయడాన్ని చూశాడు. ఒక బాలిక నీళ్ళను పట్టిపెడుతుండగా, ఇంకొక బాలిక పాత్రలను శుభ్రం చేయసాగింది.

వెంటనే ఆ ప్రధానోపాధ్యాయుడు, ''ఏమ్మా, మా బడిపిల్లలతో పనులను చేయిస్తున్నావు. చిన్నపిల్లలతో పనులను చేయించడం నేరం అనే విషయం నీకు తెలియదా?'' అంటూ ఆ ముసలావిడతో పెద్దగా అరుస్తూ మాట్లాడాడు.

ఆయనను విడిగా ఒకప్రక్కకు పిలుచుకెళ్ళిన ఆ ముసలావిడ ''తప్పుగా అనుకోవద్దు అయ్యా! ఆ ఇద్దరూ పేదింటి పిల్లలు. ఇంట్లో తినేందుకు తిండి లేదు; డబ్బులూ లేవు. రోజూ నేనే వాళ్ళతో ఇడ్లీలను తినిపిస్తుంటాను. వాళ్ళకు ఊరకనే అందిస్తే బాగోదు. పని చేస్తేనే ఏదైనా దొరుకుతుందనే విషయం వాళ్ళకు అర్థం కావాలి. అందుకే వాళ్ళతో ఈవిధంగా చిన్న చిన్న పనులను చేయిస్తూ, 'మీరు చేసిన పనికి తిని వెళ్ళండి' అని చెబుతుంటాను. వాళ్ళుకూడ ఏమాత్రం బిడియపడకుండా తింటున్నారు'' అంటూ వివరించి చెప్పింది.

''మేము పుస్తకాలను చదివిస్తూ పాఠాలను చెబుతున్నాం. మీరు జీవితపాఠాన్ని నేర్పిస్తున్నారు'' అంటూ ఆ ముసలావిడకు చేతులు జోడించి నమస్కరించి పాఠశాలవైపుకు నడిచాడు ఆ ప్రధానోపాధ్యాయుడు.



## మనకు తిరిగి లభిస్తుంది!

ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కటీ దానం చేస్తుంటాయి. చెట్లు నీడలను అందించి సాయపడుతుంటాయి. పిల్లనగ్రోవి సంగీతానికి తన ప్రాణాన్ని అర్పిస్తోంది. నిచ్చెన, మనం పైకి ఎక్కేందుకు సాయపడుతోంది. బాగా పరిశీలించినప్పుడు, ప్రకృతిలోని ప్రతి ఒక్కటీ సాయపడుతోన్న విషయం మనకు అవగతమవుతోంది. ఎదుటివారికి సాయపడినప్పుడు, తదనంతరకాలంలో దాని యొక్క ఫలితం ఖచ్చితముగా మనకు లభిస్తుంది. ఇదే ప్రకృతి నియమం.



## భావనే అత్యున్నతమైనది!

వాకిట్లో ఎవరో భిక్ష అడగటాన్ని విన్న ఒక వనిత బయటకు వచ్చింది. వీధిలో ఆడుకుంటోన్న తన కూతురుని పిలిచి, తన చేతులతో బియ్యాన్ని దానం చేయమని చెప్పింది. ఆ సంఘటనను చూసిన ప్రక్కింటావిడ, అలాగే తన కూతురు చేతులతో దానం చేయించింది. అదొక ధారావాహికగా మారిపోయింది.

కాలం దొర్లిపోయింది. ఆ ఇద్దరు మహిళలు చనిపోయి స్వర్గానికి చేరుకున్నారు. మొదటి తల్లికి, స్వర్గంలో ఉన్నతస్థానం లభించగా, రెండవతల్లికి తక్కువస్థాయిలో స్థానం లభించింది. అందువలన సదరు రెండవతల్లి, ''ఇద్దరమూ ఒకేవిధంగా దానం చేశాము కదా! మరెందుకు ఈ విధమైన పక్షపాతధోరణి?''స్వర్గాధిపతి ఇంద్రుడిని ప్రశ్నించింది.

అందుకు ఇంద్రుడు, ''ఇద్దరి పనులూ ఒకే విధమే. కానీ, ఆలోచనలు వేరు విధం. తనకు తదనంతరం తన కూతురు కూడ ఈవిధముగా దానం చేయాలనే భావనతో ఆమె తన కూతురు చేత దానాలను చేయించింది. మరి, నువ్వేమో, నీ చేతులతో దానం చేస్తే ఎక్కువ బియ్యం ఇవ్వడం జరుగుతుందనే భావనతో, ఆ కొలతను తగ్గించుకునేందుకు నీ కూతురుతో దానం చేయించావు. అయితే దానం చేయించినందువలన నీకు స్వర్గలోకప్రాప్తి లభించింది. అయితే, స్వార్థచింతన భావన వలన నీకు ఇక్కడ తక్కువ స్థాయి లభించింది''అంటూ వివరించి చెప్పాడు.



ఉన్నతమైన భావనలతో అత్యున్నతముగా సాయాలను చేద్దాము!


## ఈవిధంగా దానం చేశాడు!



గుజరాజ్ రాష్ట్రం మెహ్సానా నగరంలో కిమ్‌జీభాయ్ ప్రజాపతిని గురించి తెలియని వారంటూ ఉండరు. ఇంతకీ అతనొక రాజకీయ నాయకుడో, ప్రభుత్వ అధికారినో, గొప్ప ధనవంతుడో కాదు. ఆ ప్రాంతంలోనున్న గుడి ముందు కూర్చుని భిక్షాటన చేస్తూ, జీవనాన్ని కొనసాగిస్తోన్న వ్యక్తి. మరైతే ఆయన ఎలా ప్రసిద్ధి చెందిన వ్యక్తిగా మారిపోయాడు?

అక్కడ పేదకుటుంబాలలో అమ్మాయిలు చదువుకోవడమనేది చాలా తక్కువ. వాళ్ళు చదువుకునేవిధంగా ప్రోత్సహించడాన్ని తన జీవితకాలపు బాధ్యతగా నిర్ణయించుకున్నాడు కిమ్‌జీభాయ్ ప్రజాపతి. సంవత్సర పర్యంతం భిక్షాటన చేస్తూ, పొదుపు చేసిన డబ్బులను తీసుకుని ఒక పాఠశాలకు వెళ్తుంటాడు. అక్కడ చదువుకుంటున్న బాలికలకు పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు, దుస్తులు అంటూ కొనిస్తుంటాడు.


ఒకసారి ఆయన దగ్గర ఎక్కువ డబ్బులున్నాయి. వెంటనే ఆ పాఠశాలలో చదువుకుంటున్న అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన 10 బాలికలకు చెవిపోగులను కొనిచ్చాడు. తనకంటూ ఒక్క పైసా కూడ కూడబెట్టుకోకుండా బాలికలకు దాతృత్వం చేసిన కిమ్‌జీభాయ్ ప్రజాపతి ఏడు సంవత్సరాలకు ముందు చనిపోయినప్పుడు, ఆ ప్రాంత ప్రజలు కన్నీటిపర్యంతమైపోయారు.



# విద్యా దానం!

మనుషుల వ్యథలను చూసిన ఆ కాలపు మహారాజులు కరుణార్ద్ర హృదయాలతో అందించిన దానాలను గురించి పురాతన గ్రంథాలు వివరిస్తున్నాయి. ప్రస్తుత కాలంలో కూడ ఎంతో మంది దాతలు ఉన్నారు. నిరంతర కృషితో తాము సంపాయించిన సంపదలో కొంతభాగాన్ని స్వచ్ఛంద సేవా సంస్థలకు అందించి, ప్రజలకు సేవలను అందించే పారిశ్రామికవేత్తలు అందరూ దాతలే!

భారతదేశంలో ఈవిధంగా కొన్నివందలమంది దాతలను ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఇవాళ విద్యే ఒక కుటుంబాన్ని, ఒక తరాన్ని పురోగమింపజేసే నిచ్చెనగా ఉంటోంది. అటువంటి విద్యను అభ్యసించే అవకాశం అందరికీ లభించాలని పలువురు శ్రమిస్తున్నారు. ఉదాహరణకు గత సంవత్సరం భారతదేశంలోని పారిశ్రామికవేత్తలు అందించిన దానాల యొక్క మొత్తం 10,380 కోట్ల రూపాయలు. ఇందులో సగభాగాన్ని 10 మంది పారిశ్రామికవేత్తలు మాత్రమే అందించారు. ఇంత పెద్దమొత్తంలో విరాళములను అందించిన పారిశ్రామికవేత్తలు సదరు నిధిని విద్యాభివృద్ధికే ఉపయోగించమంటూ అభ్యర్థించారు. వీరిలో కొంతమంది విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారనే విషయం గుర్తించదగినది.



ఇదేవిధంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన విద్యాసంస్థలను గురించి హృద్యమైన విషయాలు ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉన్నతమైనది అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం. ఒకరోజు అక్కడకు నడివయస్సు దంపతులు వచ్చారు. విశ్వవిద్యాలయ డైరెక్టర్‌ను చూడాలని అడిగారు. సాధారణ వస్త్రధారణతోనున్న ఆ దంపతులను చూసిన రిసెప్షనిస్ట్, వారు తమ పిల్లలను చేర్పించేందుకు వచ్చివుంటారని భావించి, ''ఆయన బిజీగా ఉన్నారు. ఇప్పుడు ఆయనను కలిసేందుకు కుదరదు''అని చెప్పడం జరిగింది. ఆ దంపతులు విసుగు చెందలేదు.

''ఫర్వాలేదు. మేము వేచియుంటాము''అని చెప్పి, అక్కడున్న బెంచీపై వాళ్ళిద్దరూ కూర్చున్నారు. రెండు గంటల సమయం దాటింది. వాళ్ళు కదల్లేదు. డైరెక్టర్ గదిలోకి వెళ్ళిన రిసెప్షనిస్ట్, ''వాళ్ళు మిమ్మల్ని చూడకుండా వెళ్ళరనుకుంటాను సార్''అని చెప్పాడు. ఆ డైరెక్టర్ విరక్తిభావనతో వాళ్ళిద్దరినీ లోపలకు పిలిపించాడు.

లోపలకు ప్రవేశించగానే ఆ దంపతులు తగ్గుస్వరంతో ''మా కుమారుడు చిన్న వయస్సులోనే చనిపోయాడు. తన జ్ఞాపకార్థం ఏమైనా చేయాలనుకుంటున్నాము''అని చెప్పారు. అందుకు సదరు డైరెక్టర్ హేళనతో ''ఒక్కొక్కరికీ ఇక్కడ స్మారకచిహ్నం నిర్మిస్తే, ఇదొక స్మశానవాటికలాగ మారిపోతుందే?''అని అన్నాడు.

''లేదు, మేము స్మారక చిహ్నమో, శిలనో ప్రతిష్ఠించమని అడగటం లేదు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో మా అబ్బాయి జ్ఞాపకార్థం ఒక భవనాన్ని నిర్మించాలని ఆశిస్తున్నాం''

''అందుకు ఎంత ఖర్చు అవుతుందో తెలుసా? ఇప్పుడు ఈ ప్రాంగణంలోనున్న భవనాలను నిర్మించేందుకు 70 లక్షల డాలర్లను ఖర్చుపెట్టాల్సివస్తుంది''అంటూ ఆ డైరెక్టర్ అరిచినట్లుగా చెప్పాడు.

అప్పుడు సదరు దంపతులు ఒకరినొకరు చూసుకున్నారు. ''ఏంటి? ఒక విశ్వవిద్యాలయాన్ని రూపొందించేందుకు 70 లక్షల డాలర్లు మాత్రమే ఖర్చు అవుతుందా? అలాగైతే మేమే ఒక విశ్వవిద్యాలయాన్ని నిర్మించుతాము''అని చెప్పి, లేచి వెళ్ళిపోయారు. ఆ క్షణంలో సదరు డైరెక్టర్‌కు పిచ్చి పట్టినట్లుగా అనిపించింది.

లీలాండ్ స్టాన్‌ఫోర్డ్ - జేన్ స్టాన్‌ఫోర్డ్ అనే సదరు దంపతులు రూపొందించినదే ప్రసిద్ధ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం. నోబెల్ బహుమతులను పొందిన 54 మంది గొప్ప శాస్త్రవేత్తలను,

ప్రపంచంలో 74 బిలియనీర్లను రూపొందించిన విద్యా సంస్థ, స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం. ఆ నడి వయస్సు దంపతులు, క్రీ.శ. 1885 వ సంవత్సరంలో తమ కుమారుడు లీలాండ్ జూనియర్ జ్ఞాపకార్థం నిర్మించడం జరిగింది.

అమెరికాలోని విద్యావేత్తలలో మరువలేని ఒక వ్యక్తి, ఆండ్రూ కాండ్రెగీ. అమెరికన్ చరిత్రలో చాలా ఎక్కువ ధనాన్ని సంపాయించిన గొప్ప ధనవంతునిగా పేరుప్రఖ్యాతులను పొందిన వ్యక్తి. ఇనుము పరిశ్రమ ద్వారా ఎన్నో మిలియన్ కోట్ల ధనాన్ని ప్రోగు చేసిన ఆయన, తన చివరిదశ వరకు దానాలను చేస్తూనేవున్నాడు. 'గొప్ప గొప్ప ధనవంతులందరూ సమాజాన్ని అభివృద్ధి పరిచేందుకు, తమ సంపదలో కొంతభాగాన్ని ఖర్చు చేయాలి' అంటూ ప్రకటనను విడుదల చేశాడు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,000 గ్రంథాలయాలను నిర్మింపజేశాడు. ఆయన రూపొందించిన కార్నెగి మెల్లన్ విశ్వవిద్యాలయం, కొన్ని లక్షలమందిని విద్యావంతులుగా మార్చేసింది.

వీరిలాగానే ఇంకొకరు, చక్ ఫీనే. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలోని ఒక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని ఒక సాధారణమైన ఇంట్లో 92 యేళ్ళ వయస్సు వరకు జీవించాడు. 2023 లో చనిపోయేంత వరకు ఆయన సదరు ఇంటిని అసౌకర్యవంతమైనదిగా భావించనే లేదు. ఖరీదైన దుస్తులను కొనుక్కుని ధరించలేదు. లక్షల లెక్కన విక్రయించబడుతుండే ఖరీదైన బ్రాండెడ్ చేతిగడియారాలను కొనుక్కుని తగిలించుకోలేదు. తను పెట్టుకునే కళ్ళజోడు ఫ్రేమ్ కూడ దానంతటకు అది విరిగిపోతేనే కొత్త ఫ్రేమ్‌ను తగిలించుకుంటాడు. సొంతగా కారును కూడ కొనుక్కోలేదు. సాధ్యమైనంతవరకు కార్యాలయ కారునే ఉపయోగించేవాడు, లేకపోతే బస్సులో పయనించేవాడు. ఆయన కార్యాలయానికి వెళ్తుండే మోటారుసైకిలు కూడ



రంగు వెలిసిపోయివుంటుంది. 'ఇతరులు దీనిని చూస్తే ఏమనుకుంటారో?' అనే బిడియస్వభావం ఆయనకు లేదు. తన సంపాదన ఈ సమాజానికి ఉపయోగపడాలనే విషయంలో దృఢచిత్తంతో ఉన్నాడు.

ఈయన, తన జీవితపర్యంతం సుమారు 67 వేల కోట్ల రూపాయల స్థాయికి దానధర్మాలను చేశాడనే విషయాన్ని తెలుసుకున్నప్పుడు, నమ్మశక్యంగానే ఉండదు. చిల్లర వ్యాపారం చేస్తూ, ఆయన ఎన్నో కోట్ల డాలర్లను సంపాయించాడు. అయితే, తనకోసం అంటూ ఏమాత్రం ధనాన్ని పొదుపు చేసి పెట్టుకోలేదు. తన సంపదను మంచి పనులకోసం దానం చేశాడు. విషయం ఏమిటని అడిగినప్పుడు, 'మనుషులు దుస్తులు లేకుండానే పుడుతున్నారు. చివరిదశలో ఈ ప్రపంచం నుంచి ఒంటరిగానే వెళ్ళిపోతున్నారు. ఏదీ శాశ్వతం కాదు కదా?' అంటూ జవాబిచ్చాడు.

అమెరికాలోని కేలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కార్నెల్ విశ్వవిద్యాలయం, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం అంటూ పలు విశ్వవిద్యాలయాలకు ధనసాయాన్ని చేశాడు. ఐర్లాండ్ దేశంలో ఏడు విశ్వవిద్యాలయాలను కొత్తగా నిర్మింపజేశాడు. ఇంకా ఎన్నో దేశాలకు విరాళాలను అందించాడు. అయితే, ఎక్కడా తన పేరును ప్రస్తావించనీయకుండా భారీగా విరాళాలను అందించాడు ఈ దాత.


**తేటతెలుపు చందా...**

**మహిళా దినోత్సవం ప్రత్యేక తగ్గింపు!**



మార్చి 8 వ తేదీన వేడుక చేసుకుంటుండే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తేటతెలుపు మాసపత్రిక చందా మొత్తంలో ఈ సంవత్సరానికి చందా చెల్లించే మహిళలకు ప్రత్యేక తగ్గింపు అందించబడుతోంది.

ఒక సంవత్సర చందా : రూ. ~~280~~/–
మహిళలకు తగ్గింపు చందా : రూ. 150/–

రెండు సంవత్సరాలకు చందా : రూ. ~~380~~/–
మహిళలకు తగ్గింపు చందా : రూ. 300/–

ఈ తగ్గింపును పూర్తిగా ఉపయోగించుకుని, మహిళలు తమను, తమ కుటుంబాన్ని, బంధుమిత్రులను చక్కగా చూసుకుంటూ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరుకుంటున్నాము. (చందా చెల్లించే విధానాన్ని గురించి 23 – వ పేజీలో చూడగలరు)

# ఆకలిమంటలను చల్లార్చే దానం!

తన భర్తకు ఒక చిన్న శస్త్రచికిత్స చేయవలసివున్నందున తమ ఇంటి సమీపంలోనున్న ఆసుపత్రిలో చేర్పించింది శారద. దాదాపు ఒక వారంపాటు ఆసుపత్రిలో ఉండాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. భర్తకు డయిట్ అయినందువలన ఆసుపత్రిలోనే భోజనం ఏర్పాటు చేశారు. శారద ఇంట్లో ఇంటిపనులను చేసేందుకు పని మనిషి వస్తుంటుంది. ఆమె రోజూ వంట చేసి, తీసుకుని వచ్చి, శారదకు అందిస్తుంటుంది.

ఆ వారంరోజులపాటు ఆసుపత్రిలో ఉన్నప్పుడు శారద ఒక విషయాన్ని గమనించింది. ఆసుపత్రిలో రోగులందరికీ ఆహారాన్ని అందిస్తున్నారు, అదొక చిన్న ఆసుపత్రి కావడం వలన అల్పాహార శాల (క్యాంటిన్) సౌకర్యం లేదు. అందువలన రోగికి తోడుగా వచ్చిన వారు, భోజనం చేసేందుకు నానాతిప్పలు పడాల్సివస్తోంది. మధ్యాహ్న భోజనం ఆసుపత్రికి కొంచెం దూరంలోనున్న భోజనశాలకు వెళ్ళి తినవచ్చు. లేకపోతే చరవాణి ద్వారా ఆర్డర్ చేస్తే ఆహారం వస్తుంది కదా? అయితే పలువురు ఆవిధంగా చేయడం లేదు. 'రోగంతో తను అవస్థలు పడుతుండే, మనం మాత్రం రుచిగా తినడమా?' అనే ఆత్మ న్యూనతాభావన వారిని అడ్డుకున్నట్లుగా ఉంది. సాధారణముగా రాత్రి పూట పలువురు ఏమీ తినకుండా ఆకలితోనే పడుకుంటుంటారు.

'రోగి అనుభవించే బాధను, తోడుగా ఉంటుండే బంధురికాలు పంచుకునేందుకు కుదరదు. అందుకని, ఈవిధముగా వారు, తమను తాము ఇబ్బంది పెట్టుకోవాలా?' అనుకుంటూ శారద వేదనాభరితురాలైపోయింది. 'మన ఇల్లు ఈ ఆసుపత్రికి సమీపములోనే ఉండటం వలన మనకు ఇంటి నుంచి భోజనము వస్తోంది. ఎంతోదూరము నుంచి వచ్చినవాళ్ళు ఏంచేయగలరు?' అంటూ ఆలోచనలో మునిగిపోయింది.

శారద, ప్రభుత్వ అధికారిగా విధులను నిర్వహించి పదవీ విరమణ పొందడము జరిగింది. ఆమె భర్త కూడ ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని చేసిన వ్యక్తే. ఇద్దరికీ ఉపకార వేతనాలు (పెన్షన్‌లు) ఖర్చులకు తగినవిధంగా ఉంటున్నాయి. కాబట్టి ఖర్చులను గురించిన ఆందోళనలు వారికి లేవు. పిల్లలిద్దరూ విదేశాలలో స్థిరపడటం వలన ఇక్కడ వీళ్ళిద్దరూ విడిగా ఉంటున్నారు. కొడుకులు - కోడళ్ళు, మనుమలు - మనుమరాళ్ళు లేకపోవడం వల్ల సమయాన్ని గడపడమనేది కాస్తంత కష్టంగానే ఉంది.

తమ యొక్క విశ్రాంత జీవితాన్ని అర్థవంతమైనదిగా మార్చుకోవాలని శారద, ఆమె భర్త దృఢనిర్ణయాన్ని తీసుకున్నారు. తమ పని మనిషి సహకారంతో రోజూ తమకోసం వండుతోన్న రాత్రి భోజనాన్ని కాస్తంతఎక్కువగా వండించారు. ఇడ్లీలు, అట్లు, చపాతీలు అంటూ ఒక్కొక్కరోజు తమ కోసం ఏ వంటనైతే వండుతుంటుందో, దానినే కొంచెం ఎక్కువగా వండించడం జరుగుతోంది. రాత్రిపూట ఏడు గంటలకు ఆ యా భోజన పదార్థాలతో ఆసుపత్రికి చేరుకుంటుంటారు. ఆసుపత్రిలో సందర్శకుల సమయం ముగిసి, అప్పుడే అందరూ బయటకు వస్తుంటారు.

రోగులు ఉంటున్నచోటుకు వెళ్ళి, ఒక్కొక్క గది తలుపును తడుతూ, రోగి బంధువులను 'భోజనం కావాలా?' అని అడిగి, కావాలని చెప్పిన వారికి పార్శిల్‌ను అందించడం జరుగుతుంటుంది. కొంతమంది





భోజనం లేకపోయినప్పటికీ, 'వద్దు' అని చెబుతుంటారు. మరికొంత మంది బిడియంతో వద్దని చెబుతుంటారు. మరికొంతమంది బిడియంతో వద్దని చెబుతుంటారు. వారి యొక్క ఆత్మగౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లనీయకుండా, వినయవిధేయతలతో తమను తమను పరిచయం చేసుకుని, తాము ఈవిధంగా ఎందుకు చేస్తున్నామనే విషయాన్ని క్లుప్తంగా విశదీకరించి, పార్శిల్‌ను అందిస్తుంటుంది శారద.

ఒక దశలో ఆసుపత్రికి చెందిన సిబ్బంది ఈ విషయమై సాయం చేయడాన్ని మొదలుపెట్టారు. వార్డులలో విధులను నిర్వహిస్తుండే పరిచారికలే, ఒక్కొక్కరోజు ఎంతమందికి భోజనం కావాలనే విషయాన్ని చెప్పే స్థాయికి పరిస్థితి మారిపోయింది. ఒకనెల తరువాత, శారద ఇంటికి ప్రక్కవీధిలోనున్న ఒక మహిళ, సదరు ఆసుపత్రికి చికిత్సకోసం రావడం జరిగింది. శారద చేస్తోన్న సేవను చూసిన సదరు మహిళ, "వారం పర్యంతం మీరు మాత్రమే భోజనాన్ని అందిస్తే ఎలాగ? నేనూ, రెండు రోజులు భోజనాన్ని అందిస్తాను. నాకొక అవకాశాన్ని ఇవ్వండి" అంటూ శారదను అడిగినప్పుడు, తమ సేవ సంపూర్ణత్వాన్ని పొందినట్లుగా భావించింది శారద.

ఆ సంవత్సరాంతములో సెలవుల సందర్భంగా ఊరుకు వచ్చిన శారద యొక్క కుమారులు - వారి కుటుంబసభ్యులు, తమ ఇంటిని చూసి ఆశ్చర్యంలో మునిగిపోయారు. ఆసుపత్రిలో బసచేసి, చికిత్స చేయించుకుని, ఊరులకు వెళ్ళి, మరలా వైద్యులను సంప్రదించేందుకు వచ్చిన పలువురు రోగులు, వారి బంధువులు, తమ సొంతూరుల నుంచి ఆప్యాయతతో కూడిన కానుకలుగా అందించిన పనసపండ్లు, వేరుశెనగకాయలు, కందిపప్పు, పండ్లు మరియు కాయగూరలతో వారి యొక్క ఇల్లే నిండిపోయింది.

**దయతో ఇతరులకు చేసే ఏ సాయమైనా మనలో మధురమైన మార్పులను ఏర్పరుస్తుంటాయి. అవి :**

❖ కరుణార్ద్ర హృదయాలు కలిగిన పలువురు, ఎదుటివారికి సాయం చేసేందుకు విభిన్నంగా ఆలోచిస్తుంటారు. అందువలన వారి యొక్క కాల్పనిక శక్తి, ఆలోచనావిధానము అభివృద్ధి చెందుతుంటుంది. వారు కొత్త కొత్త విషయాలను అవగతం చేసుకుంటూ జీవితంలో పురోగమించేందుకు కుదురుతుంటుంది.

❖ దేనినైనా తమ యొక్క దృక్కోణము నుంచే చూడకుండా ఎదుటివారు ఏమనుకుంటారో అని ఆలోచిస్తుండే ప్రతిభ వీరిలో ఉంటుంది. అందువలన ఏ విషయాన్నైనా మనఃస్ఫూర్తిగా చేస్తుంటారు. విభిన్నమైన ఆలోచనలను కూడ స్వీకరిస్తుంటారు. తత్ఫలితంగా వారు అందరికీ నచ్చిన వ్యక్తులుగా మారిపోతుంటారు.

❖ కరుణ కురిపిస్తుండే మనస్సులో ఆందోళన, విసుగు, కోపం వంటి నిరాశావహ భావనలు తలెత్తవు. వారికి మానసిక ఆందోళన, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఉండవు. ఇతరుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన శ్రద్ధతో ఉంటుంటారు. కాబట్టి, తమ సమస్యలను పెద్దగా భావించరు. ఒకవేళ ఏదైనా సమస్య ఎదురైనప్పటికీ, దాని నుంచి సులభంగా బయటపడుతుంటారు.

❖ ఇతరులకు సాయం చేసే లక్షణాన్ని కలిగివున్నవారు, ఎవరితోనైనా నేరుగా చూస్తూ మాట్లాడుతుంటారు. ఎదుటివారు నోరు తెరిచి మాట్లాడేందుకు ముందుగానే వారి యొక్క భావోద్వేగాలను అవగతం చేసుకుంటుంటారు. వారి యొక్క సమస్యలకు తగిన పరిష్కారాలను సూచిస్తుంటారు. కాబట్టి ఎవరితోనైనా చక్కగా కలగలసిపోతుండే లక్షణాన్ని కలిగివుంటారు. ఏమాత్రం పరిచయం లేని వ్యక్తులను కూడ వీరు తమ సంభాషణ చాతుర్యంతో ఆకర్షిస్తుంటారు. ఈ ప్రత్యేకత వారికి ఉద్యోగం, పరిశ్రమ మరియు వ్యాపారం ఉంటూ అన్నింటిలో సాయపడుతుంటుంది. ఈ విషయమై వీరు, కొంతమందికి ముందస్తు ఉదాహరణలుగా కనిపిస్తుంటారు.

❖ ఇతరులపట్ల దయార్ద్రహృదయంతో ఉంటుండేవారు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధాభక్తులతో ఉంటుంటారు. ఇతరులను చక్కగా చూసుకుంటున్నట్లుగానే, తమను గురించి కూడ పట్టించుకుంటుంటారు. పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని స్వీకరించడం, చక్కగా నిద్రపోవడం, నిరంతర కృషి చేయడం ద్వారా వారు తమ ఆరోగ్యాన్ని చక్కగా చూసుకుంటుంటారు.

❖ కరుణాహృదయంతో ఉంటుండేవారు, 'ఈ ప్రపంచం ఆప్యాయతానురాగాలను పంచుతోన్న మనుషులతో నిండి వుంది' అనే భావనను అందరి మనస్సులలో ఏర్పరుస్తుంటారు. పెద్దగా పరిచయం లేని మనుషుల మనస్సులలో కూడ జీవితం పట్ల అనురక్తిని, నమ్మకాన్ని బలపరుస్తుంటారు. ●

# కనికరముతో అందించండి!



నిజమైన శ్రద్ధాభక్తులతో, కరుణతో మనకు లేక ఇతరులకు ఏదో ఒకటి అందించబడుతుండటమే దాతృత్వము. అదొక వస్తువుగా ఉండవచ్చు; డబ్బులుగా ఉండవచ్చు; మార్గనిర్దేశంగా ఉండవచ్చు; లేకపోతే వేరే విధమైన సాయంగా ఉండవచ్చు.

దాతృత్వము యొక్క అత్యుత్తమమైన అంశమే, అందులో మన క్షేమాన్ని ప్రక్కనపెట్టి, ఎదుటివారి క్షేమమే ప్రధానమని భావించడమే! బస్సులో వెళ్ళున్నప్పుడు, ఒక వయోవృద్ధునికో లేక గర్భవతికో మీ సీటులో నుంచి లేచి ఇస్తున్నారంటే, నిలబడి పయనించే శ్రమను భరిస్తూ సాయపడేందుకు ముందుకొచ్చినట్లుగా అర్థం. ఈవిధంగా దైనందిన జీవితంలో ఇతరులకు దానం చేసే అనేక సందర్భాలు ఎదురుపడవచ్చు.

డబ్బులనో, సమయాన్నో, శ్రమనో, ఎదుటివారికి అందించేందుకు సిద్ధంగానున్న ఒకరి మనస్సులో తలెత్తుతుండే భావనే దానం. ఎదుటివారికి ఈ విధంగా సాయపడుతున్నప్పుడు, ఒకరి యొక్క మనస్సులో గొప్పగా అనిపిస్తుంటుంది. ఎదుటివారితో కలగలసిపోయి ఒకే సేవను చేస్తున్నప్పుడు సామాజిక భావన తలెత్తుతుంటుంది. కొత్తగా చాలామంది స్నేహితులు పరిచయం అవుతుంటారు. ఒంటరితనంతో వేదనపడుతుండే మనుషులు, ఈవిధమైన సేవలను చేస్తున్నప్పుడు, ఇతరులతో ఆత్మీయంగా కలగలసిపోతుంటారు. తమ జీవితం అర్థవంతమైనదిగా మారిపోయినట్లుగా భావిస్తుంటారు.

ఇతరులకు మనఃపూర్వకంగా అందిస్తోన్న తరుణాలలో, అన్నింటినీ వేరొక దృక్కోణంలో చూడగలిగే భావన లభిస్తుంటుంది. ఐదు సంవత్సరాలకు పైబడిన తన కారును మార్చుకుని, ఒక కొత్త మోడల్ కారును అందుకోలేకపోతున్నామనే ఆతృతతో ఉంటున్నాడు ఒక ధనవంతుడు. ఆయన ఇంటికి సమీపంలో తోపుడుబండిపై దుస్తులను ఇస్త్రీ చేసి అందిస్తుండే ఒక కార్మికుడు ఉన్నాడు. అతను అభ్యర్థించినందుకు ఒక పాతసైకిల్‌ను సదరు కార్మికునికి కొనిచ్చాడు సదరు ధనవంతుడు. ఆ సైకిలు తనకు ఏవిధంగా ఉపయోగపడుతుందనే విషయాన్ని గొప్పగా ఆ కార్మికుడు చెబుతుండటాన్ని వినిన ధనవంతునికి, తన కారు కూడ విలువైనదనే భావన తలెత్తింది.


వ్యాపారంలో, ఉద్యోగంలో, పరిశ్రమలో ఏదో ఒక విషయాన్ని పెద్దగా సాధించినప్పుడు మానసిక తృప్తి లభిస్తుంటుంది. అదేవిధమైన మానసిక తృప్తి, సంతోషం, ఎవరికైనా దానం చేసినప్పుడు లభిస్తుంటుంది. స్వార్థచింతనను వెనక్కి నెట్టి, ఎదుటివారికి దయతో సాయం చేస్తుండే లక్షణం అలవడుతుంటుంది.

ఇంటి పనులలో కుటుంబ సభ్యులకు సాయపడుతుండటం, ఇంటి ప్రక్కనున్న బంధుమిత్రులకు అవసరమైన సాయాలను చేస్తుండటం, అదేవిధంగా బంధుమిత్రులకు, వారు ఎదురుచూస్తుండే తరుణాలలో ప్రక్కబలంగా ఉంటుండటం, పనిచేసేచోట తోటి ఉద్యోగులతో కలగలసిపోతుండటం, బహిరంగ ప్రదేశాలలో ఏమాత్రం పరిచయం లేని వ్యక్తులతో కూడ మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం అంటూ ఉంటుంటేవారందరూ ఈ ప్రపంచంలో ఆదర్శమూర్తులు. ఇతరుల జీవితాలలో మహత్తరమైన మార్పులను ఏర్పరుస్తుంటారు.

సాయాలను చేయడంలో ముఖ్యమైన విషయము, మీ శక్తికి మించిన ఏ ఒక్క విషయానికి సంబంధించి వాగ్దానం చేయకూడదు. శక్తికి మించిన సాయాన్ని కూడ చేసేందుకు ప్రయత్నించకూడదు. అది మిమ్మల్ని ఇబ్బందులలోకి నెట్టి, మానసిక ప్రశాంతతను కోల్పోయేవిధంగా చేస్తుంటుంది. కాబట్టి, 'అవసరమైనవారికి మనకు చేతనైన సాయాన్ని చేద్దాము' అనే వాక్యాన్ని మనస్సులో బలపరుచుకుని, దానధర్మాలు చేయండి. మనం ఒకరితో దయగా ఉన్నప్పుడు, ఆ ఒకరు వేరొకరితో దయగా ఉంటుంటారు. ఇదొక గొలుసుకట్టులాగ కొనసాగేవిధంగా మనం ప్రయత్నించుదాము.



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL


RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
Inners for Winners!
Label-free comfort
100% Soft combed cotton jersey fabric
Seamless body construction
Maximum free movement

Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing 1st of every month.

